సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 28 నవంబర్ 2023 : పేజీలు 19

## అభివృద్ధి సంక్షేమం
# బిఆర్ఎస్‌తోనే సాధ్యం

### ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం రాత్రి అమీర్ పేట డివిజన్‌లోని గంగుబాయ్ బస్తీ, బుద్ధనగర్, అంకమ్మ బస్తీ, హైలైట్ వెల్ఫేర్ అసోసియేషన్, ఈడెన్ అపార్ట్‌మెంట్‌లలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేశామని చెప్పారు. 2014 కు ముందు సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో రోడ్లు అధ్వాన్నంగా ఉండేవని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక రోడ్లపై మురుగునీరు ప్రవహించేదని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత మెయిన్ రోడ్డు, బస్తీ రోడ్లు అనే తేడా లేకుండా అన్ని రోడ్లను మిగతా 2లో

## కాంగ్రెస్ మాటలు నమ్మితే
# చీకటి రోజులే

- ప్రజలంతా సీఎం కేసీఆర్ వైపే
- కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదు
- ఆలోచించి ఓటు వేయండి అభివృద్ధికే పట్టం కట్టండి
- కేపిహెచ్‌బి ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అటు దేశంలో గాని.. ఇటు రాష్ట్రంలో గాని అసలు కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి కెపిహెచ్బి లో ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా 2లో

# ఒక అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

### మాదాపూర్,శేరిలింగంపల్లి డివిజన్‌లలో ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ ఎన్నికల ప్రచారం

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందని, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ పాపి రెడ్డి కాలనీలో నిర్వహించిన రోడ్ షో లో ప్రచారం నిర్వహించారు.రోడ్ షో నిర్వహించారు.ఈ రోడ్ షో లో భారీగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు. మిగతా 2లో





# ఎల్బీనగర్ ప్రజలకు అండగా బీజేపీ

### బీజేపీ ఎల్బీ నగర్ అభ్యర్థి సామ రంగారెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీ నగర్ ప్రజలకు అండగా ఉండే పార్టీ బీజేపీ మాత్రమే అని బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. సకల జనుల సంక్షేమం బీజేపీ లక్ష్యమని ప్రతి మహిళా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడానికే మహిళా రిజర్వేషన్ 33 శాతం బిల్లు బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోడీ తెచ్చారన్నారు. ముస్లిం మహిళల భద్రత కోసం త్రిబుల్ తలాక్ రద్దు చేసి వాళ్ళ జీవితాల్లో భద్రత ఏర్పరిచారని, ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ ఉచితంగ ఇచ్చారని గుర్తు చేశారు. కరోనా టీకా ఉచితంగా ఇవ్వడం ద్వారా పేద ప్రజలను మిగతా 2లో

# కాంగ్రెస్ మాటలు నమ్మితే చీకటి రోజులే



**మొదటి పేజి తరువాయి :**ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ ఎన్నికలకు సమయం ఆసన్నమైన వేళ ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మాటలు అమ్మితే తెలంగాణ ప్రజలకు మరోసారి చీకటి రోజులు వస్తాయని అన్నారు. ప్రతినిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిగా గత పదిఏళ్ల నుంచి వేలకోట్ల రూపాయలతో అనేక అభివృాఎద్ధి , సంక్షేమ కార్యక్రమాలతో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చామని తెలిపారు. నేడు ఎక్కడెక్కడ నుండో వచ్చి కనీసం కూకట్ పల్లి నియోజకవర్గంలో ఏ గల్లి ఎక్కడ ఉంటుందో కూడా తెలియని వారు.. నియోజకవర్గ పరిది తెలియని వారు కూడా ఇక్కడికి వచ్చి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. దీనిని ప్రజలు గమనించాలని కళ్ళ ముందు జరుగుతున్న అభివృాఎద్ధి చూసి ఓటు వేయాలని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు అని తెలిపారు. అలాగే ఎంతోమంది ఉద్యోగాలు చేసుకునేవారు అన్ని మౌలిక సదుపాయాలతో సుఖసంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు. దీనంతటికీ కారణం బిఆర్ఎస్ పార్టీ తీసుకున్న విధానాలే కారణమని అన్నారు. అందుకని రాబోయే రోజుల్లో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచే విధంగా అందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. నేడు సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ కంపెనీలు హైదరాబాదులో పెట్టుబడులు పెట్టి ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. ఇదంతా మంత్రి కేటీఆర్ చొరవనేనని దీనిని సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు కూడా గుర్తించాలని కోరారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో కేవలం పదేళ్ల కాలంలో ఎన్నో ప్లైఓవర్లు.. అండర్పాస్ బ్రిడ్జిలు నిర్మించామని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా ప్రక్షాలించడానికి ఇంకా అనేక చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇవన్నీ కొనసాగాలంటే శాంతిభద్రతలు.. హైదరాబాద్ మహానగరంలో ఉండాలంటే కచ్చితంగా మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని అన్నారు. అలాగే తనకు కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## సంచలన విజయాలకు కేంద్రంగా ఉన్న సికింద్రాబాద్‌లో హ్యాట్రిక్‌తో మరో సంచలనం

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం తెలంగాణ వాదానికి ఆది నుంచే కేంద్రంగా నిలిచిందని, తమ హ్యాట్రిక్ ద్వారా మరో సంచలన విజయాన్ని ప్రజలు అందించనున్నారని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సోమవారం సీతాఫలమండిలో స్థానిక కార్పొరేటర్ సామల హేమతో కలిసి సీతాఫలమండి డివిజన్‌లోని సవరాల బస్తీ, శ్రీనివాస్ నగర్, స్కందగిరి ప్రాంతాల్లో ఎన్నికల ప్రచార పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. పదేళ్లుగా సికింద్రాబాద్ ప్రజలకు నిరంతరం సేవలు అందించామని, తమ సేవలను ప్రజలు మరిచిపోరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేవలం ఎన్నికల సందర్భాల్లో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే నాయకులను, పార్టీలను నమ్మరాదని సూచించారు. సికింద్రాబాద్ నియోజకవర్గం లోని అయిదు డివిజన్ల మధ్య మెజారిటీ సాధించేందుకు పోటీలు నెలకొనడం తమ పార్టీ కార్యకర్తల ఆత్మ విశ్వాసానికి దర్పణమని అన్నారు. సికింద్రాబాద్



నియోజకవర్గం అన్ని రంగాల్లో పురోగమించిందని తెలిపారు. కార్పొరేటర్‌లు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గోషామహల్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే, నియోజకవర్గంను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా : నందకిశోర్ వ్యాస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తనను గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యేగా గెలిపిస్తే,నియోజకవర్గంను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని,ఈనెల 30వ తేదిన జరిగే ఏన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను గెలించాలని బి.ఆర్.ఎస్.గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ ఆదివారం నియోజకవర్గంలోని పలు బస్తీల్లో పాదయాత్రచేసి, స్థానిక ఓటర్లనుకల్సి అభ్యర్థించారు. సి.ఎం. కె.సి.ఆర్. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా తనవంతు కృషి చేస్తున్నారని, దేశమంతా తెలంగాణ రాష్ట్రంలోని బి.ఆర్.ఎస్. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలవైపు చూస్తున్నారని,దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయలేని పథకాలు కేవలం సి.ఎం. కె.సి.ఆర్. నాయకత్వంలో కొనసాగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. సి.ఎం. కె.సి.ఆర్. ప్రవేశపెట్టిన పథకాలకు రాష్ట్ర ప్రజలుకూడ బి.ఆర్.ఎస్. పార్టీపట్ల ఎంతో ఆదరణ చూపడంతో,త్వరలో జరిగే ఏన్నికల్లో రాష్ట్రంలో వచ్చేది బి.ఆర్.ఎస్. ప్రభుత్వమేనని ఆయన చెప్పారు.

## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షాను కలిసి సత్కరించిన ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర అసెంబ్లీ ఏన్నికల ప్రచారంలో భాగంగా బి.జె.పి. రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను, మర్యాద పూర్వకంగా బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ప్రత్యేకంగా కల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు ఎం.మనోజ్,శ్యామ్‌సుందర్ కశ్యప్,సత్యనారాయణ జాదవ్‌లు కేంద్ర మంత్రిని కల్సిన వారిలో ఉన్నారు.

## బి.జె.పి.రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు దేవర శ్రీనివాస్‌కు జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలిపిన పలువురు ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.జె.పి. కిసాన్ మోర్చా రాష్ట్ర సీనియర్ నాయకులు దేవర శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలలోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి దర్శనంను చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవర శ్రీనివాస్‌కు ప్రత్యేకంగా ఇన్‌కంటాక్స్ తిరుపతి జోన్ అసిస్టెంట్ కమీషనర్ ఎస్. సత్యనారాయణ,జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బోయిని దర్శన్,ఇన్‌కంటాక్స్ ఇన్‌స్పెక్టర్ గురు,గౌరిగే రాజేందర్‌లుకల్సి దేవర శ్రీనివాస్‌కు ఘనంగా సత్కరించి మిఠాయి తినిపించి జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవర హరిహరణ్‌కూడ శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు.

## అభివృద్ధి సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**మొదటి పేజి తరువాయి :**ఎంతో అభివృద్ధి చేశామని వివరించారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే ప్రభుత్వం ప్లై ఓవర్ ల నిర్మాణం, పార్కులు, ఫుట్ పాత్‌ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, పరిశ్రమలు, సాఫ్ట్ వేర్ రంగం అభివృాఎద్ధి చెంది లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన ఘనత కూడా తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు. తాను నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ వస్తున్నా అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలనేది తన లక్ష్యం అన్నారు. తన కంటే ముందు ఎన్నికై ఉన్నతమైన పదవులలో ఉండి కూడా చేయలేని అభివృద్ధి తాను చేశానని అన్నారు. అంకమ్మ బస్తీ వాసులు ధైర్యంగా ఉండాలని, ఎన్నికల అనంతరం ఇండ్ల సమస్య పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. పెన్షన్ లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని వారు బాధపడొద్దని, మళ్ళీ మన ప్రభుత్వమే వస్తుంది, అందరికీ ఇస్తామని ప్రకటించారు. కారు గుర్తుపై ఓటేసి మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, బస్తీ అధ్యక్షులు గొలుసు సత్యనారాయణ, బాబూరావు, సంపత్, యాదగిరి, హై లైట్ ప్రతినిధులు పీయూష్ ప్రేమ్ గుప్త,అనురాధ, మోహిని, రమణ, యోగేష్, ఉత్తమ్ సింగ్, గులాబ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



**మొదటి పేజి తరువాయి :**అనంతరం మాదాపూర్ డివిజన్ పరిధిలోని నవభారత్ నగర్,దోబీఘాట్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి సెగ్మెంట్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృాఎద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల కోసమే 6 గ్యారంటీ లను ప్రవేశపెట్టిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రాగానే పేదల దరికి ఇవి చేరుతాయని హామీ ఇచ్చారు.

## ఎల్బీనగర్ ప్రజలకు అండగా బీజేపీ



**మొదటి పేజి తరువాయి :**కరోనా మహమ్మారి నుండి కాపాడారన్నారు. ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఇచ్చారని తెలిపారు. ప్రతి వర్గానికి న్యాయం జరగాలి ఉచితంగా వైద్యం అందాలనే, ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.10 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తున్నారు. ప్రవేట్ విద్యా సంస్థల దోపిడీ పైన నియంత్రణ తీసుకు వచ్చి విద్యా హక్కులను కాపాడుతుందన్నారు. ఎల్బీ నగర్ ప్రజల క్షేమం సంక్షేమం నా కర్తవ్యం అని అన్ని విషయాల్లో మీకు అండగా వున్నాను భవిష్యత్ లో వుంటానని, నా ఊపిరి జీవితం ఎల్బీ నగర్ నియోజకవర్గ ప్రజలకు అంకితన్నారు. ఎల్బీ నగర్ లోని సమస్యల పరిష్కారం కోసం అభివృాఎద్ధి కోసమే నేను మీ ఆశీర్వాదం కోసం వచ్చానన్నారు. మురికి కాలువలు వరద సమస్యలు త్రాగునీటి సమస్యలు రోడ్ల సమస్యలు ట్రాఫిక్ సమస్యలు చెరువుల ఖబ్జా సమస్యలు అధిక హౌస్ టాక్స్ సమస్యలు రిజిస్ట్రేషన్ సమస్యలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో వున్నాయి అని ఇవి ప్రస్తుత ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి హామీ ఇచ్చి మోసం చేసి తన సంపద పెంచుకున్నదన్నారు. ప్రజలు మోసగాళ్ళకు బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని బిసి సీఎం అవ్వడం తథ్యమని, బిసి సీఎం కావాలి అంటే ఎల్బీ నగర్ లో బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి అనే మీ బిడ్డని గెలిపించాలని కోరారు. ఈ పాదయాత్రలో బీజేపీ అధ్యక్షుడు విజయ భాస్కర్ గారు దళిత మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గుండె కిరణ్, జగదీష్, రమేష్ గుప్త, యాదయ్య, ముకుంద రావు,విష్ణు, రాహుల్ మంచికంటి, విలక్షన్, సాయి, భారత్,గారు బీజేపీ జిల్లా డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమం కోరే కాంగ్రెస్‌ని గెలిపించండి

● కార్మికవర్గానికి ఐ.ఎన్.టి.యు.సి విజ్ఞప్తి ● తెలంగాణ రాష్ట్రం ప్రసాదించింది కాంగ్రెస్ పార్టీయే ● సీనియర్ ఐ.ఎన్.టి.యు.సి నేత, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ ● కార్మికుల హక్కుల కోసం చట్టాలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే ● ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నవరత్న వంటి అనేక ప్రభుత్వరంగ సంస్థలు స్థాపించి దేశంలోని లక్షలాదిమందికి ఉద్యోగావకాశాలు కల్పించి, వారి సామజిక భద్రత కోసం కార్మిక చట్టాలు తీసుకవచ్చి, కార్మిక సంక్షేమం కోరిన కాంగ్రెస్ పార్టీని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని సీనియర్ ఐ.ఎన్.టి.యు.సి నేత, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ , ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు అంబటి కృాఎష్ణమూర్తి లు రాష్ట్రంలోని కార్మికవర్గాలకు విజ్ఞప్తి చేసారు. సోమవారం బషీర్ బాగ్ లోని దేశోద్ధారక భవనంలో లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఏఐసీసీ మాజీ సభ్యులు, డా. సి. యాదగిరి, ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్, సీనియర్ నాయకులూ సి. నాగరాజు, ఐ.ఎన్.టి.యు.సి జాతీయ కార్యదర్శి బి. అమర్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్ని యాదవ్ లతో కలసి సర్వే సత్యనారాయణ, అంబటి కృాఎష్ణమూర్తి లు మాట్లాడారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ.... కార్మికులంతా ఏకమై తెలంగాణలో సుపరిపాలన తేవాలని అన్నారు. కార్మికుల సామాజిక, ఆర్థిక దోపిడీ మరియు అసమానతలను తొలగించడంలో, పూర్తి ఉపాధి కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వేతనంతోపాటు పనికి భద్రత కల్పిస్తూ కార్మికుల జీవన ప్రమాణంలో ప్రగతిశీల మెరుగుదలను తీసుకవచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు. హెచ్ఎంటి హెచ్ సి ఎల్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను మూతపడకుండా నిధులను కేటాయించి ఆదుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సంస్థలను మూసివేయడం తోపాటు ,బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆవేదన చెందారు. దేశంలో నిరుద్యోగాన్ని సృాఎష్టించి, ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోడీ తన కార్పొరేట్ మిత్రులకు గంపగుత్తగా అమ్ముకుంటున్నాడని అయన ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో వేతనాలు పెరగడంతోపాటు ఉద్యోగభద్రత ఉండేదని, పెన్షన్ విధానం కూడా సక్రమంగా అమలు చేసేదని అయన గుర్తు చేసారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో కార్మికులకు హక్కులు, సంక్షేమం, భద్రత లేకుండా పోయిందని అయన ఆరోపించారు. సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రసాదించిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గత పది సంవత్సరాలలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు కల్పించలేదు, ఉన్న కార్మికవర్గానికి చేసిందే మీలేకుండా వారు హక్కులను కాలరాసిందని అయన మండిపడ్డారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి డిసెంబర్ 9 న, సోనియమ్మ పుట్టినరోజు కానుకగా అందించాలని అన్నారు ప్రైవేటీకరణను అడ్డుకొని పరిశ్రమలు మూతపడకుండా చేసి మూతపడ్డవాడిని తెరుస్తామని హామీ ఇచ్చారు అసంఘటిత కార్మికులను కేంద్ర రాష్ట్రాల్లో ఆదుకునేందుకు కాంగ్రెస్ రావాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కార్మికవర్గానికి సర్వే సత్యనారాయణ పిలువుని చ్చారు. అంబటి కృాఎష్ణ మూర్తి మాట్లాడుతూ.... స్వతంత్రం అనంతరం కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన కార్మిక చట్టాలు దేశంలో 60 ఏళ్లపాటు కొనసాగి కార్మికులకు సంక్షేమం, భద్రత అందించాయని గుర్తు చేసారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కార్పొరేట్ అనుకూల కోడ్లను తీసుకవచ్చి దేశంలోని కార్మికుల హక్కులన్నీ కాలరాసిందని దుయ్యబట్టారు. పది సంవత్సరాల కెసిఆర్ సర్కార్ రాష్ట్రంలోని కార్మికులకు చేసిందేమీలేదని, ప్రజలకు ఉద్యోగ భద్రత కల్పించకుండా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ నియామకాలు చేపట్టి ఉద్యోగ, కార్మికుల శ్రమను దోచుకుంటుందని అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో మూతపడిన పరిశ్రమలను పునరుద్ధరించి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించలేదని అయన ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వం, మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల పరంపరను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కార్మికులు తమ ఓటుతో అడ్డుకోవాలని అయన కోరారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి, హక్కులు కాపాడుకోవడానికి రాష్ట్రంలోని కార్మికవర్గమంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అంబటి కృాఎష్ణ మూర్తి విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులూ చాంద్ పాషా, భాస్కర్, ప్రకాష్, ఎన్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమర యోధుల గెటప్‌లో డా. వీర భోగ వసంతరాయలు ర్యాలీ

● మహాత్ముల ఆశయాల స్ఫూర్తికనుగుణంగా నేటి నాయకులు ఉండాలి
● మహాత్ముల ఆశయాలకనుగుణంగా ముందుకు సాగుతా
● సామాజిక సేవకుని కుట్టు మిషన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి
● ఎల్బీనగర్ స్వతంత్ర అభ్యర్ధి డా. వీర భోగ వసంత రాయలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రజలకు స్ఫూర్తి దాయకంగా ఉండాల్సిన ప్రజా ప్రతినిదులు కొంత మంది చట్ట సభల్లో కూడా నీచంగా ప్రవర్తిస్తారని అది నేటి సమాజానికి మంచిది కాదని, రోజు రోజుకు దిగజారిపోతున్న రాజకీయాలను ప్రక్షాళన చేయాలని, నాయకులంటే ప్రజల్లో గౌరవం పెరిగే విధంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎల్బీనగర్ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్ధి డా. వీర బోగ వసంత రాయలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆనాడు ఎంతో మంది మహానుభావులు దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేశారని అలాంటి త్యాగధునుల స్ఫూర్తిని అందిపుచ్చుకొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం స్వతంత్ర అభ్యర్ధి డా. వీర బోగ వసంతరాయలు స్వాంత్ర్య సమర యోధుల వేషాధారణలతో సుమారు పది కిలో మీటర్ల మేరక పాదయాత్ర నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని హయత్‌నగర్ నుండి ప్రారంభమైన యాత్ర వనస్థలిపురం, చింతల్‌కుంట, ఎల్బీనగర్, చైతన్యపురిల గుండా దిల్‌సుఖ్‌నగర్ వరకు సాగింది. హయత్‌నగర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించిన డా. వీర బోగ వసంత రాయలు మాట్లాడుతూ సామాజిక సేవకున్ని సమాజ హితం కోసం ఉచిత వైద్య శిబిరాలు, నిర్వహించి పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేసిన వాడిని నిరంతరం పేదల పక్షాన ఉండే వాడిని, బడుగుల బిడ్డను ఆశీర్వదించాలని కుట్టు మిషన్ గుర్తుపూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినోద్‌కుమార్, దునుకు వేలాద్రి, రమేష్, శ్రీనాద్, రవినాయక్, మహేష్, సరిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా సంతోషంగా ఉంది

● మాధవరం కృష్ణారావుపై ప్రజలకు విశ్వాసం ఉంది ● కళ్ళ ముందు కనిపిస్తున్న అభివృద్ధి చూసి ఓటెయ్యండి ● కూకట్‌పల్లిని వేల కోట్లతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ● 30న కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును మూడోసారి ఆశీర్వదించండి ● సైబర్ సిటీ రేయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్ బండి మధుసూదన రెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్, కెసిఆర్ నాయకత్వంపై తెలంగాణ ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, కూకట్ పల్లి నియోజకవర్గం అభివృాఎద్ధి చేసిన ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావును మూడోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సైబర్ సిటీ రేయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్ బండి.మధుసూదన రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన కుకట్ పల్లి నియోజకవర్గంలోని గేటెడ్ కమ్యూనిటీ లోని నివాసితులు అందరూ తమ ఓటును తప్పక వినియోగించుకోవాలని సూచించారు. అపార్ట్మెంటు, గేటెడ్ కమ్యూనిటీ వాసులు ఓట్లు వేయరు ఇది గతంలో అనుకునే వారన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మన మందరం తప్పకుండా ఓట్లు వేద్దాం ఆని తెలిపారు. ఇప్పుడున్న సాంకేతిక తో ఎవరు ఓటు వేశారు లేదు అనేది అందరికి తెలుస్తుంది అని అన్నారు. మనకు మన ప్రాంతం అభివృాఎద్ధి కావాలంటే సరైన నాయకుడు గెలవాలి. మనం కూడా మన కమ్యూనిటీ కి ప్రభుత్వం నుండి పలానది కావాలి అని దైర్యంగా శాసనసభ్యుడి దగ్గర కు వెల్లగలం. మన మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేద్దాం.. గత 9.5 సంవత్సరాలుగా కొత్త రాష్ట్రం ఆవిర్భావం జరిగిన తర్వాత మన కుకట్ పల్లి అంచెలంచెలుగా అభివృాఎద్ధి జరిగింది అని అన్నారు. ఈ తొమ్మిదిన్నరేండ్ల కాలంలో ప్రపంచాన్ని వణికించిన కారణంగా దాదావు సంవత్సరంన్నర పైన ఆటంకం జరిగిన మన నియోజకవర్గ అభివృాఎద్ధి బాగా జరిగిందన్నారు. అన్నిటికంటే ప్రధానమైనది ముఖ్యమైనది నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించారన్నారు. మెరుగైన సమస్య లేని ఉచిత మంచినీటి సరపరా చేయడం, కొత్త కొత్త విశాలమైన రహదారులు, వంతెనలు నిర్మించారన్నారు. సుందరమైన



ఉద్యానవనాలు ప్రతి ప్రాంతంలోను నిర్మించడం, క్రీడా ప్రాంగణాలు ఏ ం ా ్ర ట ు చేశారన్నారు. సౌకర్యవంతమైన ఆహ్లాదకరమైన స్మశాన వాటికలు ప్రతి ప్రాంతంలోను నిర్మించారన్నారు. మురుగునీటి శుద్ధికేంద్రాలు, చెరువుల ఆక్రమణ అరికట్టి సుందరీకరణ తో అందమైన కరకట్టలు ఏర్పాటు చేశారు అన్నారు. మందిరాల పునరుద్ధరణ అభివృాఎద్దే ద్యేయంగా కృాఎషిచేసిన ఘనత శాసనసభ్యులు మాదవరం కృాఎష్ణారావు దక్కుతుందన్నారు. ఏ సమస్య ఉన్న తీర్చడానికి ప్రతి రోజు ఉదయం 6 గంటలనుండే ప్రజలకు అందుబాటు లో ఉండే నాయకుడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన మాదవరం కృాఎష్ణారావు మన నియోజకవర్గానికి ఆయన చేసిన అభివృాఎద్ధి కళ్ళముందు కనిపిస్తుందన్నారు. మల్లి మన ఓట్లను మన పరిసరాలను ప్రత్యేక శ్రద్ధ తో చక్కటి అభివృాఎద్ధి చేసే కృాఎష్ణారావుకు కారు గుర్తుకే మన ఓటు వేసి మాధవరం కృాఎష్ణారావు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### లంగర్‌హౌజ్ డివిజన్‌లో బి.జె.పి. కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్‌కు బ్రహ్మరథం పట్టిన స్థానిక బస్తీవాసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో వచ్చేది బి.జె.పి. ప్రభుత్వమేఅని,రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువచ్చేది కేవలం బి.జె.పి. పార్టీయేనని, త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కార్వాన్ నియోజకవర్గంనుంచి బి.జె.పి. పార్టీ తరపున కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి తనను గెలిపిస్తే, నియోజకవర్గంలోను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని బి.జె.పి. కార్వాన్ ఏమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన లంగర్‌హౌజ్ డివిజన్‌లోని పలు బస్తీల్లో పాదయాత్రచేసి,ఇంటింటికివెళ్ళి ఓటర్లను కల్సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎం.ఆర్.పి.ఎస్. నేతలు ప్రత్యేకంగా అమర్‌సింగ్‌కు ఘన స్వాగతంపలికి,ఎన్నికల్లో తాము బి.జె.పి. పార్టీకే ఓటువేసి గెలిపిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు,పార్టీ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE VTH ADDL DISTRICT JUDGE, R. R. DISTRICT, AT: L.B.NAGAR**
MV. OP. NO. 99 OF 2023
Between:
SMT.ANI REDDY PREMA LATHA ...PETITIONER
And
SMT.KAKARLA KAMAKSHI 2 OTHERS ...RESPONDENTS
TO,
Barre Anil Kumar, S/o. Late mugulappa, Occ: Driver, R/o. Adyudayanagar Colony, near Aremaisamma Temple, Kali Mandir, Bandlaguda Jagir, Gandipet Mandal, R.R.District, 500086 & Native of H.No.3-45, Allapur village, Balampet Mandal, Daulathbad, Vikarabad District.
(RESPONDENT NO.3)
Please take notice that in OP NO. 99 OF 2023 filed by the Petitioner for Compensation U/s 166 of 475/1B of AP.MV Rule 1989 R/w Sec 163-a 140 © of M.V.Act, 1988 against you Barre Anil Kumar, S/o. late.Mugulappa (R3) and others and the same is posted to 13/12/2023 for your appearance, you are directed to appear in person or through your advocate on 13/12/2008 at 10.30 a.m before Hon'ble Vth Addl. District Judge, R.R.District, At: L.B.Nagar otherwise the matter will be decided on merits.
//By Order of the Court//
M/S. **NP.RADHAKRISHNA REDDY, K.VISHNU VARDHAN REDDY,**
ADVOCATES
O/0.11-14-394/71B, VAASTHU COLONY, L.B.NAGAR, R.R.DISTRICT -50074
PH: 8897041447 9849527777

# ఎల్బీనగర్‌లో గెలుపు కాంగ్రెస్‌దే

- కె.సి.ఆర్ పాలనలో దగా పడ్డ ఆర్.టి.సి కార్మికుడా మన ఓటు ఎవరికి ? ● నియంతృత్వ పాలనలో ప్రశ్నిస్తే అరెస్టులు
- బీ.ఆర్.ఎస్ పార్టీని ఓడిద్దాం -కేసిఆర్ ని గద్దె దింపుదాం ● ప్రజలు మెచ్చే ఆరు గ్యారంటీల కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో
- కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అడుగడుగునా దగాకు గురైన ఆర్టీసీ కార్మికుల మనుగడ సాఫీగా సాగాలంటే అధికార పార్టీని ఓడించేందుకు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కె రాజిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పది జిల్లాలలో పర్యటించానని ఎక్కడ చూసినా అధికార పార్టీకి వ్యతిరేకత ఉందన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఓడించడానికి ప్రజలు కంకణబద్ధులై సమయం కోసం వేచి చూస్తున్నారని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దాదాపు ఖాయమైందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మార్పులు కోరుకుంటున్నారని ఆ మార్పు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నిర్ణయించుకున్నారని అన్నారు.జై తెలంగాణా సాధన ఉద్యమంలో సకల జ నుల సమ్మె కాలంలో ఆర్.టి.సి. కార్మికులు ఉద్యమంలో పాల్గొనడం వల్లనే సమ్మె ఉదృఎతంగా మారిందన్నారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణాలో 10 సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల ప్రజలు కె.సి.ఆర్. పాలనలో ఘోరంగా దగాపడ్డారని ఆరోపించారు. ఆత్మగౌరవం లేకుండా అభిమానం చంపుకొని విధులు నిర్వహిస్తున్న కార్మికుల పరిస్థితి కె.సి.ఆర్. పాలనలో రొట్టె పెనంపై నుండి పొయ్యిలో పడినట్లుగా తయారైనదనీ ఆవేదన వ్యక్తం చేశారు.2019 సంవత్సరము అసెంబ్లీ సాక్షిగా జీతాలు పెంచుతామని సీఎం కెసిఆర్ హామి ఇచ్చారనీ గుర్తు చేశారు. ముడుగోడు బై ఎలక్షన్ సమయంలో జీతాలు పెంచడానికి ఎలక్షన్ కోడ్ అడ్డుగా ఉందని మినహాయింపు కోరుతూ చీఫ్ ఎలక్షన్ కమీషనర్కు ఉత్తరం వ్రాయడం, ఎలక్షన్ కోడ్ అయిపోయి సంవత్సరం దాటినా జీతాలు ఎందుకు పెంచలేదనీ ప్రశ్నించారు. ఇది కె.సి.ఆర్. ఓట్లకోసం ఆడిన డ్రామా అని తేటతెల్లమైందన్నారు. స్టేషన్ ఘన్ పూర్లో మరో కుట్రకు తెరలేపుతూ ఎలక్షన్ అయిన తెల్లారే విలీన ప్రక్రియ పూర్తి చేస్తానని చెప్పడం కార్మికుల చెవిలో మరో పువ్వు పెట్టటానికి సంసిద్ధులవటం సిగ్గుచేటు అన్నారు. ఉద్యమ స్ఫూర్తితో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రశ్నించే హక్కును కాలరాసే విధంగా యూనియన్లపై ఆంక్షలు విధించి నిర్వీర్యం చేసే కుట్రకు తెర లేపడం సీఎం నియంతృఎత్వ పాలకు నిదర్శనమన్నారు.కోర్టు నుండి 3 నెలలో ఆర్.టి.సి. లో ఎన్నికలు జరుపమని ఉత్తర్వులు వెలువడిన ఖాతరు చేయని కార్మిక ద్రోహి సీఎం కె.సి.ఆర్. అని ఘాటుగా విమర్శించారు. మహిళా సాధికారత కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను ఆలోచింపజేస్తుందని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాజిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,నర్సిరెడ్డి, జగన్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి, అరుణ రెడ్డి ,కవితా రెడ్డి ,శోభా రెడ్డి ,విజయలక్ష్మి రెడ్డి, కోమలి ,కార్తీక్ రెడ్డి పూర్ణచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనకు కాలం చెల్లింది

- రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుంది
- బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి ● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కెసిఆర్ పాలనకు తెలంగాణ రాష్ట్రంలో కాలం చెల్లిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన జనసేన పార్టీ క ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ కు మద్దతు గా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం అభివృఎద్ధి జరగాలంటే అధికార మార్పిడి జరగాలని తెలిపారు. విద్యావంతుడైన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ని గెలిపించి అభివృఎద్ధికి ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికలో గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# రోషన్ దౌలాలో బస్తీ నిద్ర చేసిన మధుయాష్కి గౌడ్

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్:ఎన్నికల్లో భాగంగా ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కి గౌడ్ హస్తినాపురం డివిజన్ పరిధిలోని రోషన్ దౌలలో బస్తీ నిద్ర చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం బస్తీ లో గల్లీ గల్లీ లో తిరుగుతూ, కాంగ్రెస్ పార్టీ అందించేఆరు గ్యారంటీలను వివరించారు.మహిళలు అందరూ తమ ఇంటికి నళ్ల కనెక్షన్ లేదని వి , డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నాయని సమస్యలను ఆయన దృఎష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ ఇంటికి నల్ల నీళ్లు అందకపోతే ఎలక్షన్లో ఓటు అడిగా అన్న కేసీఆర్ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని కార్ గుర్తుకు ఓటు వేయమని అడుగు ఉన్నారని ప్రశ్నించారు. పదేళ్ల అధికారంలో నల్ల కలెక్షన్లు ఇవ్వని బిఆర్ ఎస్ పార్టీ వాళ్లు మళ్లొచ్చి ఏం చేస్తారు. మీ అందరికీ ఆరు గ్యారెంటీలతో పాటు నేను మరొక గ్యారెంటీ ఇస్తున్న మీ అందరికీ మంచినీళ్లు అందేలా చూసుకునే బాధ్యత నాది అన్నారు. మీ ఎమ్మెల్యే గెలిచాక మళ్ళీ మీ బస్తీలోకి వచ్చి నిద్ర చేస్తానని, మీరెవరు నా దగ్గరకు వచ్చే అవసరం లేకుండా నేనే మీ దగ్గరికి వస్తుంటానని అక్కడికక్కడే అప్పటికప్పుడే మీ సమస్యలను పరిష్కారం చేయడానికి కృఎషి చేస్తానని



అన్నారు.రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రిగా నియోజకవర్గానికి ఎన్ని నిధులు కావాలని నిధులు తీసుకొచ్చే సత్తా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , సామ రామ్మోహన్ రెడ్డి,డివిజన్ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి , మౌళి చిచ్చ, సంజీవ , శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో ముమ్మరంగా సాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

## - నియోజకవర్గంలోని అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకుంటున్న బండారి



ఉప్పల్ మేజర్ న్యూస్ : సోమవారం నాడు ఉప్పల్ నియోజకవర్గం పాతబస్తీ భరత్ నగర్ రజక సంఘంతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సమావేశమయ్యారు. సమావేశంలో పలువురు మాట్లాడుతూ ప్రజా నాయకులుగా పేరు తెచ్చుకున్నవారు ఎప్పటికీ వారి గుండెల్లో నిలిచే ఉంటారని, ప్రతి క్షణం ప్రజా శ్రేయస్సు కోసమే తపిస్తూ ఉండే వ్యక్తి బండారి లక్ష్మారెడ్డి అని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ, పలు సేవా కార్యక్రమాలతో సాగిపోతున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి నియోజకవర్గంలోని అన్ని వర్గాలనుండి సంపూర్ణ మద్దతు, ప్రజల ఆదరణ లభిస్తోందని తెలిపారు. అనంతరం లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ కులవృఎత్తుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో రజకులకు భరోసా లభించిందని, దోభీఘాట్లకు అందిస్తున్న 250 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ద్వారా ఇప్పటికే లక్షలమంది రజకవృఎత్తిదారులు లబ్ధి పొందతున్నారన్నారు. ప్రభుత్వ సంస్థల్లో లాండ్రీ కాంట్రాక్టును పూర్తిగా రజకులకే రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. రానున్న రోజుల్లో మరింతగా అభివృఎద్ధి చేసేందుకు కృఎషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తా అని, ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికలలో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్ లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. పిలుపు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృఎద్ధికి కృఎషి చేస్తూ ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నేతలు మాట్లాడుతూ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్, రజక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర కృఎష్ణ, జూపల్లి శ్రీనివాస్, అంతిగారి జంగయ్య, ముదిగొండ రవీందర్, ముదిగొండ బాలకృఎష్ణ, అంతిగారి రవి, ముదిగొండ శ్రీకాంత్, అంతిగారి పాండు, జూపల్లి బంటి, ఎర్ర అశోక్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు అండగా నిలిచే కాంగ్రెస్‌ను గెలిపించండి

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గరీబీ హటావో నినాదంతో పేదల వ్యతిరేక శక్తులతో పోరాడి భూమిని ,సంపదను పంచి పట్టిన కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నేతలు పిలుపునిచ్చారు .సోమవారం హైదర్ గూడాలోని ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్ .జె .ప్రకాష్ మాదిగ, మాజీ మంత్రి ఎం .మారెప్పలు మాట్లాడారు .తాము గత 30 సంవత్సరాలుగా ఎంఆర్పిఎస్ తరవున రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు .మాదిగలను చైతన్య పరుస్తూ ఆత్మగౌరవ పోరాటాలు చేస్తూ ఎన్నో కుల సంఘాలకు తాము స్ఫూర్తిగా నిలిచామని తెలిపారు .తమ కులానికి రాజకీయ భవిష్యత్తు సైతం కావాలి కనుక ,జాతీయస్థాయిలో అన్ని సామాజిక ,కులవర్గాల గురించి ఆలోచించే కాంగ్రెస్ ను తాము బలపరుస్తున్నామని తెలిపారు. దేశంలో నే అతి గొప్ప ప్రధానిగా పేరుపొందిన ఇందిరా గాంధీ పేదలకు 3 నుంచి 5 ఎకరాల భూమి ,సంపద ,నాలుగు నుంచి ఐదు సెంట్ల ఇళ్ల స్థలాలను పంచి ఇందిరమ్మ ఇండ్లను కట్టించిన విషయం మరిచిపోవద్దని గుర్తు చేశారు .నేడు ఇందిరమ్మ వారసులుగా సోనియా, రాహుల్, ప్రియాంక మన ముందుకు వస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజల అండగా నిలవాలని పిలుపునిచ్చారు .ఎస్సీ వర్గీకరణ కోసం ఏ మాదిగ సంఘం కోర్టును ఆశ్రయించలేదని ,తాము మాత్రమే సుప్రీంకోర్టును ఆశ్రయించామని తెలిపారు .తమ పోరాటం ద్వారానే ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలలో నిర్ణయం చేయవచ్చునని 2021 లో తీర్పు వచ్చిన విషయం మరవకూడదని అన్నారు .కనుక మాదిగల అభివృఎద్ధిని కోరే తాము ,జాతికి న్యాయం చేయాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమవుతుందని నొక్కి చెప్పారు .తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను అక్కున చేర్చుకుంటే పేదల జీవితాలు మరింత ఆర్థికంగా అభివృఎద్ధి చెందుతాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అసమానతలు తగ్గి ఆర్థికంగా ప్రజలు ఎదగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఈ సందర్భంగా వెల్లడించారు .కనుక తెలంగాణలోని మాదిగ జాతి యావత్తు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణలో స్థాపించాలని పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

# కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి

## - ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ -ఎమ్మెల్యే గాంధీకి మద్దతు తెలిపిన ఎరుకల సంఘం సభ్యులు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృఎద్ధి సాధ్యం అని ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎరుకల సంఘం కార్యవర్గ సభ్యులు రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీకి సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ ఏకగ్రీవ తీర్మానం పత్రంను వివేకానంద నగర్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీకి అందజేశారు. తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు) గ్రేటర్ హైదరబాద్ కమిటీ అధ్యక్షులు రస్థావురం సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి బిజిలి ఎల్లేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఎరుకల ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశం కు ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ , సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీ కుర్ర సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు కూతాడి రాములు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎరుకల సంఘం కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మా పూర్తి స్థాయి మద్దతు ప్రభుత్వ విప్ గాంధీకే ఉంటుంది అని అన్నారు ఏకగ్రీవ తీర్మానం అందచేయడం జరిగినది అని తెలిపారు. గాంధీ గఅన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం అని తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తాం అని ముక్తకంఠంతో పిలువునిచ్చారు. మేము అంతా ఐక్యం గా ఉండి బీఆర్ఎస్ పార్టీ విధివిధానాలకు కట్టుబడి ఉంటాం అని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గారి గెలువు కోసం కృఎషి చేస్తాం అని తెలిపారు. ఈ



సంధర్బంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నివసిస్తున్న ఎరుకల ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటానని స్పష్టం చేశారు. ఎరుకల సమాజం సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరిస్తానని తెలియచేసారు. మీకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని ప్రభుత్వ విప్ గాంధీ గారు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సత్యనారాయణ , గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బిజిలి ఎల్లేశ్, రాష్ట్ర కోశాధికారి కూతడి రవి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగులు, పోచయ్య, వెంకటేష్,నర్సింహ, రాణెమ్మ, విశ్వనాథ్, నర్సింగ రావు,వేణు , అనిల్, దుర్గ ప్రసాద్, ఆనంద్, శోభ, రేణుక , లక్ష్మి,నరేష్ , అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు దోమల మల్లేష్ మాదిగ పిలుపు

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీలను వంచనకు గురి చేస్తూ కార్పొరేట్ శక్తులకు వంత పాడుతున్న బిజెపి, బీఆర్ఎస్ లకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు దోమల మల్లేష్ మాదిగ పిలువునిచ్చారు .సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో దండోరా నేతలు పోకల అంజయ్య , ఉపాధ్యక్షులు ఈదుల పరుశురాములు,మహిళా అధ్యక్షురాలు మీనా, మాతంగి కుమారస్వామి లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాదిగలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని పిలువునిచ్చారు .మాదిగ జాతికి చెందిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావును దేశానికి ఉప ప్రధాని చేసిన ఘనత కాంగ్రెస్ దేనిని అన్నారు .ఎస్సీ ,ఎస్టీల రక్షణ కోసం అట్రాసిటీ యాక్ట్ ను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పిల్లల హాస్టలను నిర్వీర్యం చేస్తూ ,ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే శక్తులను ప్రోత్సహిస్తుందని ఆవేదన చెందారు .భవిష్యత్ తరాలకు బడులు ,గుడులకు స్థలాలు లేకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు .మరోపక్క బీజేపీ మాదిగ జాతికి చెందిన బంగారు లక్ష్మణ్ ను జాతీయ అధ్యక్ష పదవి నుంచి నాడు తొలగించి అవమానించిందని వెల్లడించారు. నేడు బీసీ జాతికి చెందిన బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి అకస్మాత్తుగా తొలగించి బడుగు బలహీన వర్గాల పట్ల ఆ పార్టీకున్న చిత్తశుద్ధిని నిరూపించు కున్నదని చెప్పారు. ఇలా బలహీన వర్గాలను అడుగడుగునా అవమానిస్తున్న బిజెపి బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలని తెలంగాణ ఓటర్లకు పిలువునిచ్చారు. భవిష్యత్తు భద్రంగా ఉండాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు .సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ,యూనివర్సిటీల అభివృఎద్ధి ,పేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే మార్గమని స్పష్టం చేశారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేసి చూపిస్తా : బిజేపి అభ్యర్థి ఎన్విఎస్ఎస్



ఉప్పల్ మేజర్ న్యూస్ : నాకు ఈ ఎన్నికలలో మరోసారి అవకాశం ఇవ్వండి అని ఉప్పల్ బిజెపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రజలను కోరారు. గతంలో గెలిపించారు. అభివృఎద్ధి చేసి చూపించాను. అప్పుడు అర్థాంతరంగా పదవి ముగిసిపోయింది. దాంతో చేపట్టిన పనులన్నీ ఆగిపోయాయి. తర్వాత వచ్చిన ఎమ్మెల్యే వాటిని నిర్లక్ష్యం చేశాడు. అభివృఎద్ధి గాలికి వదిలేశాడు. ప్రజా సమస్యలు నిర్లక్ష్యం చేశాడు. ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృఎద్ధికి దూరం చేశాడు. అలాంటి పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది. నన్ను మళ్లీ ఒకసారి గెలిపించండి. ఎక్కడ ఆగిపోయిందో అక్కడ నుంచి మొదలుపెడతా...ప్రగతిని పరుగులు పెట్టిస్తా..ఉప్పల్ నియోజకవర్గం నెంబర్ వన్ చేస్తా.. అన్నారు. శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్ లోని కావేరి నగర్, సెవెన్ హిల్స్ కాలనీ, పద్మావతి కాలనీ ,లో పాదయాత్ర నిర్వహించారు. ఉప్పల్ కావేరి నగర్ కల్వర్టు అస్తవ్యస్తంగా ఉన్న టైంలో నిధులు తీసుకొచ్చి కల్వర్టును కట్టించిన ఘనత నాకే దక్కుతుందని అన్నారు. కావేరి, నగర్, పద్మావతి కాలనీ ,సెవెన్ హిల్స్ కాల,నీలో డ్రైనేజీ వ్యవస్థ ఇప్పటికీ అస్తవ్యస్తంగానే వుంది. మళ్ళీ నేను గెలిచిన వెంటనే సమస్య పరిష్కరిస్తా అన్నారు. ఉప్పల్ ను అందమైన నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసపూరితమైన మాటలకు, డబ్బులకు లొంగకుండా ఓటు వేయాలని కోరారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో జోరు పెంచిన కారు

## - వరుస సమావేశాలు, పాదయాత్రలతో నిత్యం ప్రజల్లో అభ్యర్థి బండారి, పెరుగుతున్న ప్రజాదరణ

ఉప్పల్ మేజర్ న్యూస్ : సోమవారం నాడు ఉప్పల్ నియోజకవర్గం పెద్ద ఉప్పల్ గౌడ సంక్షేమ సంఘంతో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సమావేశమయ్యారు. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి గౌడ సంఘంమహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక గౌడ కులస్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృఎషి చేశారన్నారు. ఈత, తాటి చెట్ల పెంపకంతోపాటు పింఛన్, బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింతగా అభివృఎద్ధి చేసేందుకు కృఎషి చేస్తానని, ఒక అవకాశం ఇవ్వండి ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తా అని ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికలలో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్ లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. పిలువు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృ ఎద్ధికి కృఎషి చేస్తూ ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు. నా దృఎష్టికి తీసుకొచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని గౌడ కులస్తులు



ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అరటికాయల భాస్కర్, గౌడ సంఘం అధ్యక్షులు బజారు హరినాథ్ గౌడ్, బూత్కుల పెంటయ్య గౌడ్, మీనంపల్లి అశోక్ గౌడ్, పండ్ల శ్రీనివాస్ గౌడ్, మీనంపల్లి నరసింహ గౌడ్, కందికట్ల అశోక్ గౌడ్, పంజాల జైహింద్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, రాజ్ కుమార్,బింగి భరత్ గౌడ్ మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో గెలుపు దిశగా బీజేపీ

## కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో రెడ్డి కాలనీ, ప్రాంతంలో నిర్వహించిన బిజెపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి. గడప గడపకు కమలం గుర్తు పై ఓటు వేసి బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి ని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో బిజెపి కి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు పో రెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ లింగాల దశరథ్ గౌడ్, గూడూరు అవినాష్ రెడ్డి, పాశం శ్రీనివాస్, యోగి రాజ్, సాయి ప్రసాద్, అనిల్, సుమిత్ సింగ్, అంజి, రామంజి, కళ్యాణ్, జి.సాయికుమార్, మహేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, సురేందర్ రెడ్డి, అరుణ్, వినోద్, శ్రీకాంత్ రెడ్డి, కృఎష్ణయ్య, మోహన్ రెడ్డి మరియు వివిధ కాలనీ సంక్షేమం సంఘం సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ కమిషనరేట్ ఏసీపీగా నడిగూడెం వాసి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : సూర్యాపేట జిల్లా నడిగూడెం గ్రామానికి చెందిన చాపల. చంద్ర శేఖర్ రాచకొండ కమిషనరేట్ ఏసీపీగా ఆదివారం ఉద్యోగ భాద్యతలు తీసుకున్నారు. చంద్రశేఖర్ నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి ఇష్టంగా చదివి పోలీసు శాఖ లో ఎస్.ఐ గా ఉద్యోగం సాధించి ఉద్యోగ నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పదోన్నతులు పొంది ఉన్నత స్థాయికి ఎదిగారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చంద్ర శేఖర్ పోలీసు శాఖలో ఉన్నత స్థాయికి చేరడం పట్ల మిత్రులు, గ్రామస్థులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజా పాలన

### అధికారంలోకి వచ్చే మహిళలు మహారాణులు

### మూసారాంబాగ్ డివిజన్లో సీనియర్ కాంగ్రెస్ నాయకుల ప్రచారం



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: మలక్పేట్ నియోజకవర్గం అభివృఎద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని, చేతి గుర్తుకు ఓటేసి ప్రజా పాలన తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు షేక్ అక్బర్ను ఆశీర్వదించాంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి ప్రచారం చేశారు. మూసారాంబాగ్ డివిజన్లో తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ డివిజన్లోని సలీంనగర్ 1, 2, శ్రీపురంకాలనీ, రత్నం బస్తీ తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ను గెలిపిస్తే, మీ బిడ్డగా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృఎద్ధి చేస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి పేద, మధ్య తరగతి ప్రజల కష్టలను తీర్చేందుకు ఆరు గ్యారంటీలతో పాటు అందరికి ఆమోద యోగ్యమైన మేనిఫెస్టోను మీ ముందకు తెచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వస్తే మహిళలు మహారాణులు అవుతారని అన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, నాయకులు బద్దం సంగిరెడ్డి, సురేందర్రెడ్డి, కిరణ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ సత్తా చాటుతాం

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ







కొండాపూర్,మేజర్ న్యూస్ : మూడోసారి బిఆర్ఎస్ పార్టీ రావడం ఖాయమని కొండాపూర్ డివిజన్,హఫీజ్ పెట్, డివిజన్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు అన్నారు. సోమవారం కొండాపూర్ డివిజన్,హఫీజ్ పెట్, డివిజన్,మాదాపూర్ డివిజన్ లలో పలు కాలనీ వాసులతో ఆత్మీయ సమావేశం ఆత్మీయంగా జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అభ్యర్థి అరెకపూడి గాంధీ మాట్లా డుతూ తనపై చూపిన అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ లు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్తానని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.9 వేల కోట్ల నిధులతో అభివృాఎద్ధి చేయడం జరిగిందని,అందరి ఆశీస్సులతో సహకారంతో రాబోయే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిచి మరింత అభివృాఎద్ధి చేస్తానని చెప్పారు. ముచ్చటగా మూడో సారి భారీ మెజారిటీ తో గెలిచి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టడానికి కృాఎషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బీఆర్ఎస్తోనే అభివృాఎద్ధి, సంక్షేమం సాధ్యమని, అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చేసి, నగరంలోనే అగ్రభాగాన నిలువుతానని గాంధీ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లోని స్థానికులు బీఆర్ఎస్ పార్టీ గెలువు కొసం ఎకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలను నమ్మించేందుకు అమలు కానీ హామీలను గుప్పిస్తున్నారని, వీరికి ప్రజలు తగు బుద్ధి చెప్పాలన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే శివారు మున్సిపాలిటీలకు మహర్దశ

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : మున్సిపాలిటీల అభివృాఎద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృాఎష్టి సారించిందని, ఇందుకోసం భారీగా నిధులను మంజూరు చేస్తోందని, తెలంగాణ రాష్ట ఏర్పాటు తర్వాతే శివారు మున్సిపాలిటీలకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్సీఎల్ పార్క్, ప్రజయ్ అపార్ట్మెంట్స్, ఉమామహేశ్వర కాలనీ, వెన్ సాయి, శ్వేతా శుభం, జయభేరి, శ్రీనివాస్ నగర్ కాలనీ, కొంపల్లి విలేజ్, సెంట్రల్ పార్క్, దూలపల్లి ఎస్సీ కాలనీ, దూలపల్లి విలేజ్, ఎన్టీఆర్ స్టాచు, 120 గజాలు కాలనీ, 60 గజాలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శివారు మున్సిపాలిటీలో వేగవంతంగా అభివృాఎద్ధి చెందాయన్నారు. మన ప్రాంతం - మన అభివృాఎద్ధితో మున్సిపాలిటీలలోని అన్ని కాలనీలు, బస్తీలలో మౌలిక వసతులైన సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంజీరా నీటి సరఫరా, పార్కుల నిర్మాణం వంటి పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో కాలనీలో మరిన్ని అభివృా ఎద్ధి పనులు చేపడతామన్నారు. అభివృాఎద్ధిని కొనసాగించేందుకు - సంక్షేమ పథకాలు అందించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, బిఆర్ఎస్ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు, వైస్ చైర్మన్, ఎన్నికల ఇంచార్జ్, వార్డు సభ్యులు, వార్డ్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివభక్తుల సేవలో శివస్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్

## సాహెబ్‌నగర్ శివాలయంలో శ్రీ మల్లికార్జున భక్త సమాజం అన్నదానం

## పాల్గొన్న కమలాసుధీర్‌రెడ్డి, ముద్దగౌని లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆధ్యాత్మికి చింతన ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు ఆయారారోగ్యాలు అందుతాయని అందుకోసం ప్రతి ఒక్కరు కొంత సమయం దైవ సన్నిదిలో గడపాలని శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట శివస్వాముల అద్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఆయన శివస్వాములతో కలిసి సాహెబ్‌నగర్ శివాలయంలో ప్రత్యేక పూలజు నిర్వహించారు. అనంతరం ఆలయంలో శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆద్వర్యంలో జరగుతున్న నిత్యాన్నదాన వంట శాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శివస్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆద్వర్యంలో ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి రోజు సుమారు మూడు వందల మందికి అన్నదానం జరుగుతు ందని, సోమవారం సుమారు 12 వందల మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. దేవ దేవుడి ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో శాంతి సమాజం నిర్మాణం జరగాలని అందుకోసం ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతల అలవర్చుకోవాలని ఆయన కోరారు. ఈ అన్నదాన కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్థు చైర్ పర్సన్ కమలాసుధీర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రంగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ముఠాగోపాల్‌కు పద్మశాలి సంఘం మద్దతు

## ముషీరాబాద్‌లోని అన్ని డివిజన్‌లలో ఉన్న



పద్మశాలి సంఘాల ప్రతినిధులు ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్‌కు తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ,ఎమ్మెల్యే ముఠాగోపాల్,యువనేత ముఠాజయసింహ, వీ.శ్రీనివాస్‌రెడ్డి, పద్మశాలి సంఘం నేతలు-తలకొక్కు సంజీవ్,వంశీ,రామశ్రీనివాస్,పున్నసత్యనారాయణ, బింగినవీన్, మల్లికార్జున శివకుమార్, బాసాని పద్మ, కొక్కుల దేవేందర్, చిక్కాదేవదాసు, ఎయిర్‌టెల్ రాజు.ఊర్మిళ,బిల్లదీపిక, భాగ్యలక్ష్మి, వంగరి స్వర్ణ, సుకన్య, మురళీధర్,స్వర్ణలత, చిక్కారామదాసు ,జర్నలిస్టు శివ పాల్గొన్నారు.
-ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# సికింద్రాబాద్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తాం

## బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫలమండి డివిజన్‌లోని చిలుకలగూడ, కింది బస్తీ, శ్రీనివాస్ నగర్, మార్కండేయ నగర్ ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్తూ కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని అన్నారు. బీసీని బీజేపీ సీఎం అభ్యర్థిగా ప్రకటించారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బీజేపీతోనే సాధ్యమని, మోడీ నగరంలో జరిగిన ఓ సభలో ఏబీసీడీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, తాను ఎమ్మెల్యే అయ్యాక సికింద్రాబాద్ రూపు రేఖలు మార్చుతామని వెల్లడించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏ బస్తీ చూసినా సమస్యలు పేరుకుపోయాయని, పార్సిగుట్టను దత్తత తీసుకున్న ముఖ్యమంత్రి తిరిగి ఇటువైపు కూడా చేడలేదని అన్నారు.

# పీఎం మోడి రోడ్‌షోకు అపూర్వస్పందన

## ఘనస్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు,ప్రజలు



ప్రధాని మోడి రోడ్ షో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు. గొప్ప సందడి జోష్ నింపింది. సోమవారం ఉదయం నుండే ఏర్పాట్లు సాగాయి. రోడ్లుకు బారికేడ్లను నిర్మించారు. ట్రాఫిక్ ను మళ్లించారు. బీజేపీ కార్యకర్తలు, ప్రజలు రోడ్‌షోకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. కళాకారుల నృత్యాలు, తీన్‌మార్ నృత్యాలు, డీజే,పూలజల్లులతో పీఎం మోడికి రోడ్డుపొడవునా జనం నీరాజనాలు పలికారు. మోడీని చూసేందుకు జనం ఎంతో ఆసక్తి చూపారు. నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుండి ప్రజలు తరలివచ్చారు. ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూసరాజు పీఎం మోడికి స్వాగతం పలికారు. పీఎం మోడి తో పాటు రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్,కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి రోడ్‌షోలో పాల్గొన్నారు. సాయంత్రం కావడంతో ఆఫీసుల నుండి ఇంటికి వెళ్లే ఉద్యోగులు,ప్రైవే ట్ ఉద్యోగులు,సామాన్యులు ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నారు. బస్ సౌకర్యంల ేకపోవడంతో జనాలు తిప్పలు పడ్డారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు



ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ హోటల్ స్వాగత్ గ్రాండ్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సంద్రపల్లి వెంకటయ్య సభాధ్యక్షతన మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోరిన విధంగా ఉప్పల్ భగాయత్ లో మాదిగ భవన్ ఏర్పాటు కోసం స్థలం కేటాయింపుకు సంబంధించి మన ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి స్థల కేటాయింపుకు కృషి చేస్తానని మరియు 2 కోట్ల రూపాయల నా సొంత నిధులతో మాదిగ భవన్ నిర్మాణంలో భాగస్వామిని అవుతానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ సామాజిక వర్గంకోసం ఉప్పల్ నియోజకవర్గంలో మాదిగ భవన్ ఏర్పాటు అనేది గొప్ప విషయం అని, దాంట్లో నేను భాగస్వామ్యం అవడం అనేది నాకు చాలా సంతోషంగా ఉందని, ఇది ఒక గొప్ప అవకాశంగా భావించి గెలిచిన వెంటనే మాదిగ భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

### ఉప్పల్ నియోజకవర్గం భగాయత్‌లో మాదిగ భవన్ ఏర్పాటుకు కృషి చేస్తా

అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సామాజిక వర్గం సంక్షేమానికి పెద్దపీట వేసిందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని ఆలోచన దళితబంధు పథకం అని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తుందని, ఎస్సీ సామాజిక వర్గం యొక్క పేదరికం రూపుమాపి, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచి సమాజంలో ఆత్మగౌరవంతో బతకాలనే గొప్ప సంకల్పంతో ఎస్సీ సామాజిక వర్గం సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మన నియోజకవర్గంలో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్నికల తర్వాత దళితబంధు పథకం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మన జిల్లాలోని 12 ఎస్సీ సంక్షేమ వసతి గృహాల ద్వారా ఎంతో మంది పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారని, రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అలాగే పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా లక్ష 16 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మూడోసారి ప్రభుత్వం ఏర్పడ్డాక గౌరవ ముఖ్యమంత్రి గారు దానిని రెట్టింపు చేస్తారని అన్నారు. . అనంతరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, కోర్ కమిటీ మెంబర్స్ నాగారం బాబు మాదిగ, మంచాల యాదగిరి, కుమ్మరి సంఘం యాదగిరి, మాజీ కౌన్సిలర్ ముత్యాల నరసింహ, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, సెక్రటరీ బొల్లం జ్యోతి, మేడ్చల్ జిల్లా సెక్రటరీ వేముల హరిబాబు, గద్దల దుర్గయ్య, గొర్ల జగన్, మైలారం నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి అజహరుద్దీన్ మద్దతుగా యూసుఫ్ గూడా, షేక్ పేటలో పాదయాత్ర చేసిన నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ పేర్కొన్నారు. షేక్ పేట లో సోమవారం పాదయాత్ర నిర్వహించారు. జూబ్లీహిల్స్ ప్రజలు మార్పు కోరుతున్నారని, ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్ గెలుస్తారని, షేక్ పేట ప్రజలు ఎప్పుడు కాంగ్రెస్ కే మద్దతు పలుకుతారని పేర్కొన్నారు. ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి బిఆర్ఎస్ వాళ్ళు వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చిన బిఆర్ఎస్ కి ప్రజలు బుద్ధి చెప్పాలని , కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీసీ బంధు, మైనారిటీ బంధు, పథకాలను బిఆర్ఎస్ బంధు లాగా బిఆర్ఎస్

### జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి



నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల తెలంగాణగా చేసిండ్రు అని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని నవీన్ యాదవ్ గుర్తు చేశారు. పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. అవినీతి తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రైస్తవుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్



కాప్రా, మేజర్‌న్యూస్ : రాష్ట్రం లో కానీ , దేశంలో కానీ క్రైస్తవుల సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకే రాబోయే ఎన్నికల్లో తన సంపూర్ణ మద్దతు అని ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలిపింది. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిల్ అధ్యక్షులు జోసెఫ్ , గౌరవ అధ్యక్షులు విల్సన్ సింగం లు మాట్లాడారు...గత 10 ఏళ్ల కాలంలో తెలంగాణలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ క్రైస్తవులను మోసం చేస్తూ క్రిస్టియన్ నామినేటెడ్ పోస్టులను ఎస్సీలకు కేటాయిస్తూదని దుయ్యబట్టారు. 2019 సంవత్సరంలో క్రైస్తవుల స్మశాన వాటిక లకు 64 ఎకరాల భూమిని కేటాయిస్తూ జీవో తీసుకువచ్చిన ప్రభుత్వం అట్టి స్థలాన్ని ఇంతవరకు చూపించకపోవడం విచారకరమని అన్నారు .క్రైస్తవులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక వైఫల్యం చెందిందని అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీలకు మైనారిటీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు జరగబోయే ఎన్నికలలో క మద్దతు ప్రకటిస్తూ తెలిపారు.

## శ్రీ గురునానక్ దేవ్ జీ మహరాజ్ 554వ జయంతి వేడుకలు



హైదరాబాద్ మేజర్ న్యూస్: గురుద్వారా శ్రీ గురు సింగ్ సాభ మరియు గురుద్వారా సాహెబ్ సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలోహైదరాబాద్లోని నాంపల్లి రోడ్లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో శ్రీ గురునానక్ దేవ్ జీ మహరాజ్ 554వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకి భాయ్ బల్విందర్ సింగ్ జీ లోపోకే శ్రీ దర్బార్ సాహెబ్ శ్రీ అమృాఎత్ సర్ సాహెబ్ పంజాబ్ రచించిన కీర్తనలు ,భాయ్ జుజార్ సింగ్ జీ శ్రీ దర్బార్ సాహెబ్ శ్రీ అమృాఎతసర్ సాహెబ్ పంజాబ్ కీర్తనలు భక్తులను అలరించాయి ఈ కార్యక్రమానికి స్థానిక రాగి జాతా మరియు కథాకర్ కూడా దీవాన్ అర్దాస్ సమాప్తి యొక్క పోరోగ్రామ్లో పాల్గొని గురు కా లంగర్ సేవ చేశారు.

# ఎల్బీనగర్‌లో హస్తం హవా

- కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి అనూహ్య స్పందన
-కాలనీల్లో విస్తృత ప్రచారం చేస్తున్న సుచి యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంలోని కాలనీలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుచి యాష్కి గౌడ్ ప్రచారానికి కాలనీలలో మహిళలు హారతులు పడుతున్నారు. సుచి యాష్కికి తోడుగా మహిళలు స్వచ్ఛందంగా తరలి వచ్చి ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదు యాష్కి గౌడ్‌ను గెలిపించాలని కోరుతు ఆయన సతీమణి సుచి యాష్కిగౌడ్ సోమవారం మన్సూరాబాద్ డివిజన్‌లోని సౌత్ ఎండ్ పార్క్, ప్రెస్ కాలనీలలో కాంగ్రెస్ నేతలతో కలిసి పాదయాత్ర ద్వారా ఇంటింటికి ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ పుష్కలంగా ఉందన్నారు. ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న స్పందన చూస్తుంటే గెలుపు తథ్యమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనతో విసిగిన ప్రజలు మార్పు కోసం కాంగెస్ వైపు చూస్తున్నారని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. మంచితనానికి మారుపేరైన
మధు యాష్కి గౌడ్‌ను ఆదరించి ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నగోని వెంకన్నగౌడ్, జాలే వెంకట్‌రెడ్డి, దీపిక వెంకట్‌రెడ్డి, గుమ్మకొండ రేణుక, వీరమల్ల శ్యాంసుందర్ గౌడ్, కాలనీల వాసులు పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం



కాప్రా, మేజర్‌న్యూస్ : చర్లపల్లి డివిజన్ లో కాంగ్రెస్ ప్రచారం జోరుగా సాగుతోంది. ఉప్పల్ కార్పొరేటర్ రజిత ఇంటింటికి తిరుగుతూ.... కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డినే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రచారం జోరు



తండ్రి పిజెఆర్ గారి లాగా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తు, సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూస్తున్నానని ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి తెలియజేశారు ఆనంద్ నగర్ కాలనీలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి మేయర్ ఉండి కాలనీలో ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని, ఒక కార్పొరేటర్ గా ఉండి పద్మావతి కాలనీ వెంకటరమణ కాలనీ నవీన్ నగర్ లలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తామని ఇండ్లు లేని పేద ప్రజలందరికీ రాజీవ్ గృహకల్ప ద్వారా ఇండ్లు నిర్మిస్తామని,ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండే నాయకులు కావాలా లేక ఎలక్షన్ ల ముందు వచ్చి పోయే నాయకులు కావాలా ఆలోచించాలని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని, విజయ రెడ్డి గుర్తు చేశారు. పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసేవ మరచి కబ్జాల యావలో సుధీర్‌రెడ్డి

- దక్కన్ క్రానికల్ స్థలాన్ని టీఎన్ఆర్ సంస్థకు కట్టబెట్టిన సుధీర్‌రెడ్డి
- హట్ పర్మిషన్‌తో ఎక్సైజ్ స్థలం స్వాహా
- దళితుల భూమి గుంజుకుని లేఅవుట్
- ప్రైవేటు భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు..ఎమ్మెల్యే కబంధ హస్తాల్లో ప్రభుత్వ స్థలాలు



దిల్ సుఖ్ నగర్, మేజర్ న్యూస్ : కంచే చేను మేసిన విధంగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వాటిని కొల్లగొట్టాడని ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపించారు. సోమవారం ఎల్బీనగర్లోని బీజేపీ కార్యాలయంలో సామ రంగారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సిరీస్ భూములను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కబ్జా చేశాడు కాబట్టే తాను విసిరిన సవాల్కు ఆయన స్పందించలేదన్నారు. ఒక్క సిరీస్ భూములనే కాకుండా నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములన్నింటినీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చెర బట్టాడన్నారు. ప్రస్తుత చిత్రా లేవుట్ ప్రాంతంలో 2009లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దక్కన్ క్రానికల్ పత్రికా యాజమాన్యానికి 6,375 గజాల స్థలాన్ని కేటాయించిందన్నారు. అనివార్య కారణాల వల్ల సదరు సంస్థ ఆ స్థలాన్ని వినియోగించుకోలేక పోయింది. సదరు సంస్థ ఆస్తులను బ్యాంకులు అటాచ్ చేసుకున్నప్పటికీ, ప్రభుత్వ భూమి అయినందువల్ల ఈ స్థలాన్ని ఆర్థిక సంస్థలు స్వాధీనపరచుకోలేదన్నారు. ఆ సమయంలో హుడా ఛైర్మన్గా ఉన్న సుధీర్‌రెడ్డి తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని సదరు స్థలాన్ని టీఎన్ఆర్ అనే రియల్ ఎస్టేట్ సంస్థకు ధారాదత్తం చేశాడు. ఈ విషయంలో తనకు సంబంధం లేదని చెప్పడానికి వీల్లేదన్నారు. ఈ తతంగంలో అతని పాత్ర ఉందనడానికి పలు మీడియా సంస్థలకు సుధీర్‌రెడ్డి ఇచ్చిన ఇంటర్వ్యూలే నిదర్శనమన్నారు. సదరు స్థలాన్ని టీఎన్ఆర్ సంస్థ కొనుగోలు చేస్తే తప్పేముందని సుధీర్‌రెడ్డి వితండవాదం చేస్తున్నాడన్నారు. తాను హుడా ఛైర్మన్గా ఉన్న సమయంలో ప్రభుత్వ భూమిని ఓ రియల్ ఎస్టేట్కు ఎలా కట్టబెడతారో సుధీర్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సుధీర్‌రెడ్డి భూ దాహానికి అంతే లేదన్నారు. **హట్ పర్మిషన్తో కబ్జా...** మన్సూరాబాద్ డివిజన్లో సర్వే నెం.51/2లో గల సుమారు రూ.100 కోట్లకు పైగా విలువ గల ఎక్సైజ్ శాఖ స్థలాన్ని ఎమ్మెల్యే అనుచరులు స్వాహా చేసి షోరూంలను ఏర్పాటు కొరకు జీహెచ్ఎంసీకి దరఖాస్తు చేసుకున్నారన్నారు. కానీ, సదరు భూమి ప్రభుత్వ స్థలమని పేర్కొంటూ ఆ దరఖాస్తును జీహెచ్ఎంసీ తిరస్కరించిందన్నారు. దీంతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్థానిక జోనల్ కమిషనర్పై ఒత్తిడి తెచ్చి ఆ స్థలానికి హట్ పర్మిషన్ ఇప్పించాడన్నారు. దీంతో ఆ స్థలంలో షోరూం వెలసిన మాట నిజమో కాదో ఎమ్మెల్యే ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. సదరు భూమి ఇప్పటికీ ధరణి పోర్టల్లో నిషేధిత జాబితాలోనే ఉందన్నారు. ఈ విధంగా ప్రజాసేవను మరచిన సుధీర్‌రెడ్డి కబ్జాల యావలో ఉన్నాడన్నారు.

**దళితుల భూమి గుంజుకుని లేఅవుట్..**హయత్నగర్ డివిజన్లోని అన్మగల్ హయత్నగర్లో సర్వే నెం.255లో గతంలో దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూమిని ఎమ్మెల్యే ప్రోద్బలంతో ప్రభుత్వం గుంజుకుని లేఅవుట్లు చేస్తోందన్నారు. పేదలకు గూడు సౌకర్యం కల్పించాల్సిన టీఆర్ఎస్ ప్రభుత్వం గత ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన భూములను లాక్కుని రియల్ ఎస్టేట్ సంస్థగా మారిందన్నారు. ఓ వైపు నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతుండగా, ప్రభుత్వ భూములను మాత్రం ఎమ్మెల్యే స్వాహా చేశాడన్నారు. హయత్నగర్ డివిజన్లోని ఒక పార్కులో అపార్ట్మెంట్ నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకోగా సరూర్నగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. పార్కులో ఇంటి నిర్మాణం కోసం చేసుకున్న దరఖాస్తుకు ఎన్ఓసీ ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిదన్నారు. లింగోజిగూడ డివిజన్లో అవేర్ సొసైటీ ఆధ్వర్యంలోని సర్వే నెం.37 నుంచి 45లలో గల హుడా అప్రూవ్డ్ లేఅవుట్లో 2,285 గజాల పార్కు స్థలం, దాని పక్కనే ఉన్నటువంటి అక్రమ లేఅవుట్లోని స్థలం కబ్జాకు గురవుతోందని కాలనీవాసులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎమ్మెల్యే ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆ స్థలాన్ని ఎమ్మెల్యే తన అనుచరునికి కట్టబెట్టాడని ఆరోపించారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే సుధీర్‌రెడ్డి కబ్జాలను ఒక వెబ్ సిరీస్ తీయవచ్చన్నారు. సుధీర్‌రెడ్డి భూకబ్జాలపై తాను న్యాయస్థానాలను ఆశ్రయిస్తానన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ భూములను చెరబట్టిన సుధీర్‌రెడ్డి గనుక మళ్లీ గెలిస్తే ప్రైవేటు భూములకు కూడా రక్షణ ఉండదన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే సుధీర్‌రెడ్డి భూ కబ్జాలన్నింటిపై చర్యలు తీసుకుంటామన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించి, కబ్జాకోరు, చీటర్ అయిన సుధీర్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనిపల్లి శ్రీనివాస్రెడ్డి, ఎల్బీనగర్ బీజేపీ కన్వీనర్ కత్తా రవీందర్గౌడ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నీల ఆనంద్ కుమార్, మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు నాంపల్లి రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు అండగా నిలిచిన బిఆర్ఎస్‌కే మా మద్దతు



సోమాజిగడ/మేజర్ న్యూస్ : బి.అర్.ఎస్. ప్రభుత్వం గీత కార్మికులను అన్ని రకాలుగా గీత కార్మికులకు అండగా నిలిచింది అని. , కాంగ్రెస్ పార్టీ మాత్రం గతంలో వృాఎత్తి చేసేందుకు చెట్టు మీద నుంచీపడి చనిపోయి నా ఏ మాత్రం పట్టించుకోలేదని ,కల్లు దుకాణాలను మూసివేసిందని, తద్వారా ఉపాధి కోల్పోయి 46 మంది గీత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ఆలేరు మాజీ ఎంఎల్ ఎ బూడిద భిక్షమయ్య గౌడ్ తెలిపారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇటీవలే అధికారంలోకి వచ్చిన కర్ణాటకలో కల్లు పై నిషేధం విధించిందని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు 765 జి ఒ ద్వారా ఇబ్బందులు పెట్టారని,సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ట్యాంక్ బండ్ పై పెట్టాలని,ఆయన జయంతి అధికారికంగా చేయాలని కాంగ్రెస్ కు విజ్ఞప్తి చేస్తే పట్టించుకోలేదన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 400 కోట్లతో తాటి వనాల అభివృాఎద్ధి చేశారని,500 కోట్ల తో 5 ఎకరాల భూమి ని కేటాయించారన్నారు.గౌడ సోదరులకు వైన్స్ లలో రిజర్వేషన్లు కేటాయించింది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అని,రైతు భీమా మాదిరిగానే కల్లు గీత కార్మికులకు భీమా కల్పించారని,గౌడ సోదరులు అందరు బి ఆర్ ఎస్ కు అండగా నిలబడాలని, ఈ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కి ఓటెయ్యాలని,ప్రొఫెసర్ భీమా నాయక్ ఆధ్వర్యంలో చిన్న చెట్లను అభివృాఎద్ధి చేస్తున్నారని,తాటి వనాల అభివృాఎద్ధి, సొసైటీ లకు చెట్ల కేటాయింపు బి ఆర్ ఎస్ పాలనలో జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జై గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామాగౌడ్,గౌడ సంఘం నాయకులు మధుసూదన్ గౌడ్, గూడ రవీందర్ గౌడ్, శంకర్ గౌడ్, వెంకట రమణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బాగ్ అంబరపేట లోని శ్రీ శిరిడీ సాయిబాబా సంస్థాన్ దేవాలయం లో సోమవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న అంబరపేట సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు దంపతులు.అంతకు ముందు దేవాలయం లో నర్సింగ్ రావు కుటుంబ సభ్యులతో కలిసి పలు విశేష పూజలు, దీపారాధన జరిపారు.

# బీసీల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమవుతుంది

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : దేశంలో ఏ రాష్ట్రంలో అమలు గాని సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేస్తున్నందున బిసిలందరూ బిఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు ఏ . రాజేశ్వర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సంఘం ఇతర నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ కులాలకు సామాజిక భవనాల నిర్మాణానికి 45 ఎకరాల స్థలము ,మార్కెట్ కమిటీ చైర్మన్ ల నియామకాల లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, హాస్టల్లో విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనాలు ,మహాత్మ జ్యోతిరావు పూలే స్కాలర్షిప్ తో విదేశాల్లో చదివే విద్యార్థులకు రూ.20 లక్షలు, 261 బీసీ గురుకులాలు ,బీసీల కోసం ఎంబీసీ కార్పొరేషన్ ,చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించడం వంటివి చేపట్టి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాడని అన్నారు .ప్రగతి నిరోధకులైన కాంగ్రెస్ ,బిజెపిలు చెబుతున్న మాయమాటలకు మోసపోవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు .జనాభాలో 56% ఉన్న బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ,సిడబ్ల్యుసి, పిసిసి, డిసిసి వంటి పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించకుండా అవమానించారని గుర్తు చేశారు. బిజెపి పార్టీ బీసీల ఓట్ల కోసమే బీసీ ముఖ్యమంత్రి అనే నాటకానికి తెరలేపిందని అన్నారు .అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడిచినా బీసీ బిల్లు పార్లమెం టులో ప్రవేశపెట్టకుండా వంచిస్తుందని ధ్వజమెత్తారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకుండా కుల గణన చేయకుండా బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తుందని అన్నారు .కనుక ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు తమ ఓటుతో బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు .ఈ తీర్పుతో తెలంగాణలోని బీసీలంతా బిఆర్ఎస్ ప్రభుత్వాన్నే బలపరుస్తున్నారని తెలి యచెప్పాల్సిన సమయం ఆసన్నమైనదని వెల్లడించారు. ఈ సమావేశంలో సం ఘం ఉపాధ్యక్షులు పూసల సత్యనారాయణ, కార్యదర్శి యు .నగేష్ ,జాయింట్ సెక్రెటరీ లింగం ,ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలను ఓడిద్దాం

**- మైకు గుర్తుకు ఓటేద్దాం - కార్పొరేట్ విద్యను తెలంగాణ పొలిమేర దాటిద్దాం - కార్పొరేట్ విద్యా నియంత్రణ జెఏసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలను రాబోయే ఎన్నికల్లో ఓడించి, కార్పొరేట్ విద్యను తెలంగాణ పొలిమేర దాటించాల్సిన అవసరం ఉందని కార్పొరేట్ విద్యా నియంత్రణ జెఏసి చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గం తెలంగాణ రిపబ్లికన్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నోజు శ్రీనివాసులు తెలిపారు. కార్పొరేట్ విద్యా దోపిడీ క బంధ హస్తాలలో విల విలలాడుతున్న తల్లిదండ్రులు ఆలోచించాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం నియోజకవర్గంలోని పలు కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద తల్లిదండ్రులకు మోయలేని భారంగా మారిన ప్రైవేట్, కార్పొరేట్ ఫీజుల దోపిడీని నియంత్రించకుండా కార్పొరేట్ విద్యా వ్యాపారులకు కాపలా కుక్కలుగా పాలకులు మారారని ఆయన ఆరోపించారు. అధికారికంగా గుర్తించబడ్డ పేదలు తమ పిల్లలు నియంత్రణ లేని ఫీజులతో దోపిడీకి గురవుతుంటే నియంత్రణ కమిటిలు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నా కూడా ప్రభుత్వ తీరును ఏమనుకోవాలని ఆయన నిలదీశారు. కార్పొరేట్ విద్యా దోపిడీ కబంధ హస్తాలలో విల విల లాడుతున్న తల్లిదండ్రులు, విద్యార్థులు ఆలోచించాలని, ప్రభుత్వం



అందించే వివిధ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధి ఎంత, కార్పొరేట్ విద్యా సంస్థలకు చెల్లించే ఫీజు ఎంత ఆలోచించాలని చెన్నోజు శ్రీనివాసులు ప్రజలను కోరారు. అందుకోసం కార్పొరేట్ శక్తులకు కాపలాగా మారిన పార్టీలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు ప్రజల హక్కుల సాధనకై, కార్పొరేట్ విద్యా నియంత్రణకై, మంచి సమాజ నిర్మాణం కోసం పోరాడుతున్నానని తనను ఆశీర్వదించి మైకు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ఎల్బీనగర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు గ్యారెంటీ కార్డు 'కాంగ్రెస్' అనిల్ కుమార్ యాదవ్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః తెలంగాణ ప్రజలకు గ్యారెంటీ కార్డు కాంగ్రెస్సే అని కాంగ్రెస్ యువనేత అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో పలు డివిజన్లలో ఆయన పాదయాత్ర చేస్తున్నారు.యువతకు ఆయన మార్గదర్శకంగా నిలుస్తున్నారు.యువత ఓట్లు కాంగ్రెస్‌పార్టీకే అని అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువవికాసం, చేయూతపథకాలతో పాటు తెలంగాణ పునర్నిర్మాణానికి కాంగ్రెస్ ఖచ్చితమైన భరోసా కాంగ్రెస్ పార్టీ అని అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నార. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# కూకట్‌పల్లిలో కాపు సంఘం మద్దతు కాంగ్రెస్ పార్టీకే

● నియోజకవర్గ ప్రజల అండదండలతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది ● నిరంతరం అందుబాటులో ఉంటూ నిస్వార్ధంగా సేవలందిస్తా...

● కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్



బాలానగర్ మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు ముగ్గు చూవుతున్నారని వారి అండదండలతో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి చెందిన కావు సంఘం నాయకులు అందే శ్రీరామ్ మూర్తి కావు సంఘం తరవున పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. దళిత బంధు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం విఫలమై ప్రజల నుండి పూర్తిగా వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ప్రజల్లో అపారమైన నమ్మకాన్ని చురగొందని ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని పూర్తిస్థాయిలో బలపరుస్తారన్నారు. తాను స్థానికుడిని కాదని ప్రతిపక్ష పార్టీలో ఆరోపించడం విచారకరమన్నారు. తాను కూకట్ పల్లి నియోజకవర్గానికి సుపరిచితుడునని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు. కూకట్ పల్లి చెందిన పాత కొత్త పాతతరం నాయకులు కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ 80 నుండి 90 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల అండదండలతో కూకట్పల్లిలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందన్నారు. కూకట్ పల్లిలో కాంగ్రెస్ గెలిస్తే 6 గ్యారంటీలను అమలుపరిచేందుకు శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కోఆర్డినేటర్ నేతి శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి బాలాజీ, అందే శ్రీరామ్ మూర్తి, ఏం. లక్ష్మయ్య, కట్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ డివిజన్‌వాసులు ఏదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను శాయశక్తులా పాటుపడతానని,త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని బి.ఆర్.ఎస్. కార్వాన్ ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ ఆదివారం గుడిమల్కాపూర్‌లోని పలు బస్తీల్లో పాదయాత్ర చేసి,ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి అభ్యర్థించారు. స్థానిక సమస్యలు పరిష్కారం కావాలంటే,బి.ఆర్.ఎస్. పార్టీకే ఓటువేసి తనను గెలిపించాలన్నారు. తనను గెలిపిస్తే, స్థానికులు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా నెరవేరుస్తానని, మూడోసారికూడ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్. పార్టీయే అధికారంలోకి వస్తుందని, ముచ్చటగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్.యే మూడోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆయన జోస్యం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నేతలు,పార్టీ కార్యకర్తలు,బస్తీవాసులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కిసాన్ మోర్చా సీనియర్ నేత దేవర శ్రీనివాస్ నివాసానికి తరలివచ్చిన హెచ్.పి.రాష్ట్ర వాటర్ బోర్డు చైర్మన్ శ్రీదర్శన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసెంబ్లీ ఏన్నికల్లో భాగంగా గోల్కొండ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు పర్యవేక్షణకు వచ్చిన హిమాచల్‌ప్రదేశ్ వాటర్ బోర్డు చైర్మన్ శ్రీదర్శన్ శనివారం బి.జె.పి. కిసాన్ మోర్చా రాష్ట్ర సీనియర్ నాయకుడు దేవర శ్రీనివాస్ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా దేవర శ్రీనివాస్ ప్రత్యేకంగా ఆయనను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీదర్శన్‌జీ పార్టీ నేతలనుద్దేశించి మాట్లాడుతూ పార్టీ నేతలు,కార్యకర్తలందరు భారత ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన అన్ని రకాల పథకాలను ప్రజల్లోకివెళ్ళి విస్తృతంగా ప్రచారంచేసి,బి.జె.పి. అసెంబ్లీ అభ్యర్థుల గెలుపుకు శక్తివంచన లేకుండా పాటుపడ్డాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. సీనియర్ నేతలు బాలప్రసాద్ తివారీ,ఉదయ్‌కుమార్,కట్టా నర్సింగ్‌రావు,సుధీర్ యాదవ్, సుధాకర్ యాదవ్,సందేశ్ యాదవ్,మురళికృష్ణ గౌడ, భీమ్‌సింగ్,యాదయ్య, వికాస్ సంత్ జ్ఞానేశ్వర్,వెంకటేష్ సాగర్,ప్రభు పూజారి,శివాజీ బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే

# 6 గ్యారెంటీలను నియోజకవర్గంలో అమలు చేయిస్తా

## .. దేవుడిపై ప్రమాణం చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఆదాం సంతోష్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను నియోజకవర్గంలో అమలు చేయిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి సీతాఫలమండి లోని నామాలగుండు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయంలో దైవ సాక్షిగా ప్రమాణం చేశారు. వీటిని అమలు పరిచే క్రమంలో ఎలాంటి కమీషన్‌లు తీసుకోకుండా అర్హులందరికీ వర్తింపచేస్తానని ఆలయంలో తెలిపారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు ఒక్కసారైనా దేవుడి మీద ప్రమాణం చేశారా? నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేయాలి. అవినీతి లేకుండా పథకాలను పారదర్శకంగా అందరికి అందిస్తాను. దేవుడి గుడిలో ప్రమాణం చేసే దమ్ము, దానికి కట్టుబడి ఉండే ధైర్యం ఒక్క ఆదం కుటుంబానికి ఉందన్నారు. నా ప్రమాణాన్ని గుర్తించి చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కొండల్ కృష్ణ వెంకటేశ్వర్ రావు, మహమ్మద్ షకీల్ ఖాన్, వహిద్, అభిషేక్, అనిల్, వెంకట్ రెడ్డి, రవి, రవి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# మోడీ గ్యారంటీనే ప్రజలకు శ్రీరామ రక్ష

## శ్రీ కృష్ణ నగర్‌లో పాదయాత్ర చేసిన జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; అభివృద్ధి కోసం ప్రజలకు మోడీ గ్యారంటీనే ప్రజలకు శ్రీరామ రక్షా అని జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం యూసుఫ్ గూడా డివిజన్ శ్రీ కృాఎష్ణ నగర్ లో పాదయాత్ర నిర్వహించారు. డబల్ ఇంజిన్ సర్కార్ ప్రజలకు చేయూతనందిస్తుందని, మోడీ అంటే అభివృాఎద్ధి, అభివృాఎద్ధి అంటే మోడీ అని, మోడీ పాలన స్ఫూర్తి గా జూబ్లీహిల్స్ లో అభివృాఎద్ధి చేస్తామని, జూబ్లీహిల్స్ లో బీజేపీ ని గెలిపించాలని కోరారు. జూబ్లీహిల్స్ లో మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, జూబ్లీహిల్స్ ప్రజలు బీజేపీ ని విశ్వసించడం వలన ఈ ఎన్నికల్లో బీజేపీ ని గెలిపిస్తారని దీపక్ రెడ్డి పేర్కొన్నారు.

# మహబూబ్ నగర్ మూడోసారి బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్ విజయం సాధిస్తారు : శ్రీనివాస్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహబూబ్ నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృాఎద్ధి చేసి సమస్యలు లేకుండా చేసిన ఎమ్మెల్యే వి శ్రీనివాస్ గౌడ్ మూడోసారి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని బిఆర్ఎస్ నాయకులు దు0బాల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ కు చెందిన దుంబాల శ్రీనివాస్ రెడ్డి సోమవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్ ను పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండు పర్యాయలు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మహబూబ్ నగర్ ను అన్ని రంగాలలో అభివృాఎద్ధి పరిచి అగ్రగామిగా నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర చారి, కృాఎష్ణమూర్తి చారి, గోపి చారి, శేఖర్ గౌడ్, సుదర్శన్ పాల్గొన్నారు.

# యూసుఫ్ గూడాలో బీజేపీలో చేరిన పలువురు మహిళలు, యువకులు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; బీజేపీ తోనే అభివృాఎద్ధి సాధ్యం అని భావించి బీజేపీ లో చేరినట్టు సోమవారం బీజేపీ సెంట్రల్ హైదరాబాద్ మహిళా మోర్చా కార్యదర్శి చెన్ను స్వప్న ఆద్వర్యం లో బీజేపీ లో చేరిన పలువురు పేర్కొన్నారు. వీలందరికి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి బీజేపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

# మధు యాష్కీని భారీ మెజార్టీతో గెలిపించాలి

## - ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: మధు యాష్కీ ని భారీ మెజార్టీ తో గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి కోరారు. సోమవారం యాదవుల ఆత్మీయ సమ్మేళనం చల్ల వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎస్వీ కన్వెన్షన్ ఓల్డ్ హయత్ నగర్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి మాట్లాడారు. యాదవులు ఉత్పత్తి చేసే పాలు తెల్లగానే ఉంటాయి గౌడు కల్లు తెల్లగానే ఉంటుందని, 2004 నుంచి 20 సంవత్సరాలు కలిసి పనిచేస్తున్నామని, ఢిల్లీలో పనిచేస్తున్నాడని తెలిపారు. నేను హైదరాబాదులో పని చేస్తున్న నుంచి కార్యాన్ని సాధించాలంటే మొక్క పోయిన ధైర్యం ముందు ఆ సంకల్పం ఉందన్నారు. రాబోయే రోజుల్లో మీ యొక్క అమూల్యమైన ఓటు మధు యాష్కీ వేసి మెజార్టీతో యాదవ సంఘం సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రాజ్యసభ ఆలిండియా ఆల్ జేడీ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ జేపీసీ చౌదరి. ఎమ్మెల్సీ కపిల్ వైఫ్ దిలీప్ కుమార్. సినిమా యాక్టర్ బండ్ల గణేష్. ప్రొఫెసర్ ఓ బి సెల్ ప్రవీణ్ కార్వింగ్. సిపిఐ కార్యదర్శి మామిడి శేఖర్ రెడ్డి. వజీర్ ప్రకాష్ గౌడ్. హయత్ నగర్ డివిజన్ గజ్జి శ్రీనివాస్ యాదవ్. వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్. రంగారెడ్డి మహిళా అధ్యక్షురాలు కళ్యాణ్ సుజాత. రెడ్డి. దండు ఉపేంద్ర యాదవ్. దాసరి. శ్రీనివాస్ యాదవ్. తండు శ్రీనివాస్ యాదవ్. అర్చన ఐలయ్య న్యాయవాది ముంత యాదగిరి వెంకటరెడ్డి. కడారి నరసింహ ప్రదీప్ యాదవ్. ఐలాంలో శ్యామ్. గిరి యాదవ్. కుమార్ యాదవ్. గజ్జి భాస్కర్. మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# కేసిఆర్ కుటుంబ పాలన నుంచి విముక్తం కావాలి :కొలన్ హన్మంత్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేసిఆర్ కుటుంబ పాలన నుంచి విముక్తం కావాలని, తెలంగాణ గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డిలతో కలిసి పాదయాత్ర చేస్తున్నారు. ఈ పాదయాత్రలో భాగంగా ప్రతి వీధికి, ప్రతి కాలనీకి, ప్రతి అపార్ట్మెంట్ కి, ప్రతి ఇంటికి ,ప్రతి సొసైటీకి వెళుతూ వాళ్ళ సమస్యలు చర్చించి వాళ్లకి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు తెలియజేస్తూ ప్రతి సమస్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుండి తీరుస్తానని తెలియజేశారు. ఇప్పుడున్న ప్రతి ఒక్క సమస్య తీరాలంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని చెప్పి ఇప్పుడున్న దొంగలను గద్దమీద నుంచి దింపాలని తెలియజేశారు. ప్రతిరోజు పాదయాత్ర చేస్తున్నప్పుడు కాలనీవాసులను కలసి వాళ్లతో చర్చిస్తూ, నియోజకవర్గంలో సమస్యలను ఎన్నో ఇబ్బందులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి తెలుసుకున్నారు. వాటన్నిటికీ పరిష్కరిస్తానని



తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని ఓటేసి గెలిపించుకునే బాధ్యత మన మీదుందని న్యాయమైన పాలనలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే జీవిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీనివాస్ రావు, బన్నీ, రాజేష్, అనంతయ్య, కుమార్ యాదవ్, ప్రేమ్ కుమార్, మధు, ప్రవీణ్ ,శ్రీశైలం, నర్సింహా రెడ్డి, కె.ఎస్.ఆర్ సైన్యం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జెసిబి బ్రదర్స్ నర్శింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలపై 341, 324, 506కింద కేసు నమోదు

### విలేకరులపై దాడిని ఖండించిన జర్నలిస్టులు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ లో ప్రభుత్వ స్థలాల్లో మట్టిని త్రవ్వి కబ్జాచేస్తూ అక్రమ నిర్మాణాలు నిర్మించడంలో ఆరితేరిన తిమింగళాలు జేసిబి బ్రదర్స్ నర్శింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలపై ఎట్టకేళకు జవహర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. జవహర్‌నగర్ ఇన్స్‌పెక్టర్ కె సీతారాం తెలిపిన వివరాల ప్రకారం...జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ విలేకరి శంకరాచారి తన తొటి విలేకరులతో కలిసి విధినిర్వహణలో భాగంగా లక్ష్మినర్శింహస్వామి ఆలయం సమీపంలోని సర్వే నంబర్ 691 ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని త్రవ్వుతు, అక్రమ నిర్మాణాలు చేపట్టిన ప్రాంతానికి వెళ్లి వాటిని పోటోలు తీశారు. అక్కడే ఉన్న భూకబ్జాదారులు నర్శింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి అన్నదమ్ములు ఇద్దరు శంకరాచారి ద్వీచక్రవాహనాన్ని అడ్డగించి పోటోలు ఎందుకు తీశారంటూ అసభ్యపదజాలంతో దూషిస్తూ బయభ్రాంతులకు



గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడ్డారు. తీసిన విడియోలు, పోటోలను డిలిట్ చేయకుంటే రాళ్లతో దాడి చేసి చంపుతా నంటూ బెదిరించారు. బెదిరించిన వీడియో ఆధారంగా, శంకరాచారి ఫిర్యాదు మేరకు నర్శింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలపై 341, 324, 506, ఆర్ డబ్ల్యూ 34 కింద కేసు నమోదు చేశామని తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామని ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. ఇప్పటికే వారిద్దరిపై అనేక కేసులు నమోదు అయి జైలు జీవితం కూడా గడిపారన్నారు.

**జర్నలిస్టులపై భూకబ్జదారుల దాడిని ఖండిస్తున్నాంః జర్నలిస్టులు..** అక్రమ మట్టి త్రవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని పోటోలు తీస్తున్న విలేకరులను చంపుతానంటూ బెదిరంచడాన్ని జవహర్‌నగర్ జర్నలిస్టులు ఖండించారు. సోమవారం కార్పోరేషన్‌లోని అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహల వద్ద నిరసన తెలిపారు. ముందుగా మహనీయుల విగ్రహలకు పూలమాలలు వేసి నినాదాలు చేశారు. భూకబ్జాదారులైన అన్నదమ్ములు నర్శింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు అమర్, సత్యనారయణ, వెంకటకృష్ణ, కిరణ్, అరుణ్‌కుమార్‌త్యాగి, ప్రశాంత్, రాజు, గిరి, గోపాల్‌చారి, రాము, పవన్, తదితరులు పాల్గోన్నారు.

# జియాగూడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః త్వరలో జరిగే ఎన్నికల్లో తనను మూడోసారి ఏమ్మెల్యేగా గెలిపిస్తే, తప్పకుండా జియాగూడలో నెలకున్న అన్ని సమస్యలను పూర్తిగా పరిష్కరించి, డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతానని,మజ్లీస్ పార్టీ కులాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమస్యలను తీర్చి పార్టీఅని,తమ పార్టీ మతతత్వ పార్టీకాదని కార్వాన్ మజ్లీస్ పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి,స్థానిక ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. తాను కార్వాన్ ఏమ్మెల్యేగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ,జి.హెచ్.ఎం.సి.,జలమండలి నిధులతోపాటు ఏమ్మెల్యే నిధులతో వందల కోట్ల పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, తాను చేపట్టిన అభివృద్ధి పనులనుచూసి,తనను మరోసారి ఏమ్మెల్యేగా గెలిపించాలని



స్థానిక ప్రజలను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో పార్టీ నేతలు,బస్తీవాసులు, పలు కులాలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హైదరాబాద్ ఫుడ్ ఇన్ స్టా మీట్





మాదాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ ఫుడ్ బ్లాగర్స్ అందరూ కలసి గత అయిదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న హైదరబాద్ ఫుడ్ ఇన్ స్టా మీట్ లో భాగంగా 6.0 ఈవెంట్ ని నిర్వహించింది. హైటెక్ సిటీ ప్రాతంలోని నాలెడ్జ్ సిటీ, రాస్తా లాంజ్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఫుడ్ బ్లాగర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఫ్రీడమ్ హెల్తీ ఆయిల్ తమ సహకారాన్ని అందించింది.హైదరాబాద్ ఫుడ్ డైరీస్కు చెందిన ప్రముఖ ఫుడ్ బ్లాగర్ మహ్మద్ జుబైర్ అలీ ఫుడ్ బ్లాగర్స్ లో మరింత ఉత్సాహాన్ని రెట్టింపు చేసారు. ఇందులో వస్తున్న కొత్త సంస్కృాఎతులను, మారుతున్న దోరణుల సవాల్ లను ఎదుర్కొంటూ ముందుకు సాగేలా వారిలో అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఫుడ్ బ్లాగర్ కాలేరని... నాణ్యమైన సమాచారం కోసం అందుకు కావాల్సిన సరైన ఆహార సమాచార కంటెంట్ ని ఎంపిక చేసుకునే విధానాలపై బ్లాగర్స్ కి పలు అంశాలపై మెలకువలను అందించారు. దీని వల్ల హైదరబాదీ ఫుడ్ ఇండస్ట్రీ ఎదగడమే కాకుండా ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించిన వారమవుతామని ప్రముఖ ఫుడ్ బ్లాగర్ మహ్మద్ జుబైర్ అలీ అన్నారు.

# ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలికిన గర్దాసు శ్రీనివాస్ నేత



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బిజెపి ఓబీసీ సెల్ జాతీయ నాయకులు గర్దాసు శ్రీనివాస్ నేత ఘన స్వాగతం పలికారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ విచ్చేసిన సందర్భంగా గర్దాసు శ్రీనివాస్ నేత ఘన స్వాగతం పలికి ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఓబీసీ సెల్ బిజెపి జాతీయ నాయకులు గర్దాసు శ్రీనివాస్ నేత మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అతి శక్తివంతమైన నాయకుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోతున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ తదుపరి మేలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైతం బిజెపి అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటుందన్నారు.



ఎన్టీఆర్‌స్టేడియం లో జరుగుతున్న కోటిదీపోత్సవంలో ప్రధాని మోడి పాల్గొన్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# కంటోన్మెంట్ గులాబీమయం

## వాడవాడలా గులాబీకి అద్భుత స్పందన



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో గులాబీ గెలుపును ఆపడం ఎవరితరం కాదని సీనియర్ నాయకులు ఎంఎన్ శ్రీనివాస్, కట్టెల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు భారీ మెజార్టీ ఖాయమని... కాంగ్రెస్, బీజేపీలకు తగిన శాస్తి తప్పదని తేల్చిచెప్పారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని 2 వార్డు రసూల్ పురాలోని కట్టమైసమ్మ టెంపుల్ సమీపంలో నిర్వహించిన గులాబీ మీటింగ్ కు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. గులాబీ పార్టీకే ఓటేస్తామంటూ ప్రతినబూనారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత తరపున ఆమె సోదరి నవ్రత ఈ మీటింగ్ లో పాల్గొన్నారు. గులాబీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా గులాబీ నేతలు ఆమెను ఘనంగా సన్మానించారు. సీనియర్ నాయకులు ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి మంచి స్పందన లభించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత తరపున ఆమె సోదరి నవ్రత మాట్లాడుతూ.. మీటింగ్ ను పెద్ద ఎత్తున నిర్వహించిన పార్టీ నేతలను అభినందించారు. ఎన్నికల్లో గులాబీ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కంటోన్మెంట్ లో గులాబీజెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ మీటింగ్ లో సీనియర్ నాయకులు ఎంఎన్ శ్రీనివాస్, కట్టెల శ్రీనివాస్ యాదవ్ తో పాటు టీఎన్ శ్రీనివాస్, కుమార్ ముదిరాజ్, శ్రీనివాస్, రవి, శ్రీనివాస్ ముదిరాజ్, నరేశ్, రఫీక్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే పార్టీ గెలుపునకు పునాదులు : ఎమ్మెల్యే వివేకానంద

గాజులరామారం మేజర్ న్యూస్ : మతతత్వ బిజెపి, వారంటీలు లేని గ్యారెంటీలతో ప్రజలను గందరగోళానికి గురి చేసే కాంగ్రెస్ పార్టీలకు కుత్బుల్లాపూర్ లో చోటు లేదు, బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే పార్టీ గెలుపునకు పునాదులని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడా మేస్త్రి నగర్ అక్సా మసీద్ ప్రాంతానికి చెందిన 50 మంది యువకులు 125 – గాజులరామారం డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గఫ్ఫర్, వారి మిత్రబృందంలోని సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర ఏళ్లలో శాంతిభద్రతలకు ఏ ఒక్క ఆస్థానం లేకుండా అభివృద్ధి – సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్నామని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొడుతూ పగటివేషగాళ్ళల ప్రజల్లో తిరుగుతున్నారన్నారు. అభివృద్ధిని మరిచి విద్వేషాలను రెచ్చగొట్టే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు కుత్బుల్లాపూర్ లో చోటు లేదన్నారు. అజ్జు, వసీం, అర్షద్, ఫెరోజ్, ఇద్రిఫ్, జహీర్, సమీర్, మొయిజ్, సమి లతో పాటు 50 మంది బిఆర్ఎస్



పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో– ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బిఆర్ఎస్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు సాజిద్ ఖాన్ సాబ్, మాజీ కౌన్సిలర్ బొప్పా రంగారావు, అబ్దుల్ ఖాదీర్, డాక్టర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడలో ఘనంగా ఆయ్యప్ప స్వామి మహాపడిపూజ



### ప్రత్యేక పూజలు చేసిన లక్ష్మారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి

కాప్రా, మేజర్‌న్యూస్ : కుషాయిగూడ పారిశ్రామికవాడలోని అన్నపూర్ణ ఎస్టేట్లో అయ్యప్ప భక్త బృందం కుషాయిగూడ అధ్వర్యంలో అయప్ప స్వామి మహచడి పూజను కన్నుల పండువగా నిర్వహించారు. గురుస్వామి వాసిరెడ్డి శివప్రసాద్ అధ్వర్యంలో మండా గంగాధర్ రావు బింగిశ్రీనివాస్ రావుల 18వ మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. పూజా ప్రాంగణంలో విఘ్నేశ్వరుడు, సుభ్రమణ్యాస్వామి, అయ్యప్ప స్వామిల ప్రతిమలతో కేరళ శభరిమల ఆలయం మాదిరిగా బంగారు వర్ణంతో కుడిన 18 పడి మెట్లను ఏర్పాటు చేసి పూలు, పండ్లతో అందంగా అలంకరించారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం నుంచి రాత్ర వరకు స్వామివారి కీర్తనలు, భజనలతో ఆప్రాంగణమంత అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగింది. కోదాడ భాస్కర్ గురుస్వామి భక్త బృందం అలపించిన పాటలకు కన్నెస్వాములు, భక్తులు లయబద్ధంగా నృత్యాలు చేస్తూ చూపరులను ఆకట్టుకున్నారు. పూజ అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు, అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఉప్పలపాటి రఘు, ఎస్ అర్.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు (శేషు), వీరశేకర్, అమర్నాద్ ఎస్.రామారావు, మఖార్జునెడ్డి, బదార్ల సాంబశివరావు, కోమటినేని విష్ణుమోహన్రావు బి.అనంద్ గౌడ్, మధుకర్రెడ్డి, స్వాములు వివిధ పార్టీల నాయకులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మధు యాష్కి గెలుపే లక్ష్యంగా ప్రచారం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మధు యాష్కి గారి గెలుపే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర యూత్, కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ జక్కిడి శివ చరణ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సోమవారం ఎల్బీనగర్ చౌరస్తా నుండి హయత్ నగర్ వరకు ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా జీపులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బి.వి శ్రీనివాస్,ఎల్. బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.

## బీఆర్ఎస్‌కు యువత మద్దతు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ప్రజలందరి దీవెనలతో కంటోన్మెంట్ లో గులాబీజెండా ఎగరేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత తెలిపారు. ప్రజలంతా మళ్లీ కేసీఆర్ సర్కారునే కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎటు చూసినా జై బీఆర్ఎస్ నినాదమే ప్రతిధ్వనిస్తోంది. ముఖ్యంగా యువత అంతా గులాబీపార్టీకే జై కొట్టారు. ఈ మేరకు వందలాది మంది యువకులు.. లాస్యనందితను కలిసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ కే ఓటేస్తామని వెల్లడించారు.

## కాశీ దేవ్ దీపావళిలో పాల్గొన్న 70 దేశాల రాయబారులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్:: ప్రపంచంలోని పురాతన మతపరమైన నగరం కాశీ (వారణాసి)లో దేవ్ దీపావళిని ఘనంగా జరుపుకున్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 12 లక్షల దీపాలతో ఘాట్లను వెలిగించడంతో సోమవారం దేవ్ దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. బాబా విశ్వనాథ్ ఆలయాన్ని 11 టన్నుల పూలతో అలంకరించారు. శ్రీకాశీ విశ్వనాథ్ ధామ్ గంగా ద్వారం వద్ద యోగి ప్రభుత్వం గ్రాండ్ లేజర్ షోను కూడా నిర్వహించింది. ఇందులో, పర్యాటకులు విశ్వనాథ్ ధామ్, కాశీ మరియు శివుని మతపరమైన కథ, గాథను చూడగలిగారు, వినగలరు. ఈసారి 70 దేశాలకు చెందిన రాయబారులు, ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు కూడా దేవ్ దీపావళి పండుగను తిలకించారు. కాశీలో జరిగిన ఈ మహత్తర కార్యక్రమంలో భారతదేశం, విదేశాల నుండి 8 లక్షల మందికి పైగా పర్యాటకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి మరింత వేగవంతం

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ అభివృాఎద్ధి బీఆర్ఎస్తోనే సాధ్యమని, ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి మరింత అభివృాఎద్ధి చేసి రుణం తీర్చుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. ఆదివారం 132- జీడిమెట్ల డివిజన్ పరిధి అంగడిపేట, ఓమ్ బుక్స్ అపార్ట్మెంట్స్, రామరాజు నగర్, జీడిమెట్ల విలేజ్, కుత్బుల్లాపూర్, జయరాం నగర్, అయోధ్య నగర్, వినాయక నగర్, కృాఎష్ణ కుంజ్ ప్రాంతాలలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత తొమ్మిదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో జీడిమెట్ల డివిజన్లోని అన్ని కాలనీలు, బస్తీలలో మౌలిక వసతులైన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులను చేపట్టామన్నారు. మన ప్రాంత అభివృాఎద్ధి, సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, అభిమానులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గురుద్వార్‌ను దర్శించుకున్న మంత్రి తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: గురునానక్ జయంతి సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం అమీర్ పేటలోని గురుద్వార్‌ను దర్శించుకున్నారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం గురుద్వార్ నిర్వహకులు మంత్రిని సన్మానించారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆనం జీత్ కౌర్, సురేందర్ సింగ్, సుమిత్ తదితరులు ఉన్నారు.

## రవికుమార్ యాదవ్ గెలుపుకోసం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి భారీ బైక్ ర్యాలీ

● ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ● భారీగా తరలి వచ్చిన బీజేపీ శ్రేణులు,కార్యకర్తలు,నాయకులు,మహిళలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ కు మద్దతుగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.గచ్చిబౌలి రాయదుర్గం నుండి ప్రారంబమైన ర్యాలీ మధురానగర్, ఖాజాగూడ, నానక్ రాం గూడ, విప్రో సర్కిల్, గౌలిదొడ్డి, గోపన్ పల్లి తాండ, గోపన్ పల్లి , నల్లగండ్ల, హుడా కాలనీ, నల్లగండ్ల గ్రామం, గుల్ మోహర్ పార్క్, వరకు సాగింది.ఈ ర్యాలీలో బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ తో పాటు చేవెళ్ల పార్లమెంట్ మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో మార్పు రావాలంటే ఎన్నికలలో కేసీఆర్ కి బుద్ధి వచ్చే విధంగా చూడాలని కోరారు.బీజేపీతో అభివృాఎద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందని.. అవినీతి పార్టీలను అంతమొందించాలని పిలువునిచ్చారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో రవికుమార్ యాదవ్ కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ తన గెలువుకోసం అహర్నిశలు పనిచేస్తున్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి, బిజెపి శ్రేణులకు, నాయకులకు రుణపడి ఉంటానని తెలిపారు.నరేంద్ర మోడీ నాయకత్వం లో శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బిజెపి జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి అజహరుద్దీన్ శ్రీకృష్ణ నగర్‌లో పాదయాత్ర

### మార్పు ను కోరుతున్న జూబ్లీహిల్స్ ప్రజలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బిఆర్ఎస్ పాలన తో విసుగు చెందిన జాబ్ ప్రజలు మార్పు ని కోరుతున్నారని జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం యూసుఫ్ గూడా డివిజన్ శ్రీ కృాఎష్ణ నగర్ లో ప్రచారం నిర్వహించారు. ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి బిఆర్ఎస్ వాళ్ళు వస్తున్నారని, ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చిన బిఆర్ఎస్ కి ప్రజలు బుద్ధి చెప్పాలని , కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీసీ బందు, మైనారిటీ బందు, పథకాలను బిఆర్ఎస్ బంధు లాగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలిపారు.

## బీఆర్ఎస్‌కు ఓట్లతోనే బుద్ధి చెప్పాలి

### హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ ; రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్కు ఓట్లతో బుద్ధి చెప్పాలిని, కేసిఆర్ కుటుంబ పాలన నుంచి విముక్తం కావాలని, తెలంగాణ గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి కొంపల్లి నుండి 500 మందితో బైక్ ర్యాలీగా రోడ్ షోను ప్రారంభించారు. అనంతరం కొంపల్లి క్రాస్ రోడ్డు నుండి దూలపల్లి వరకు రోడ్ షో కొనసాగింది. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ అందరి సంపూర్ణ మద్దతు తెలపాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గారెంటీలను వివరించి, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జ్యోష్ణ శివారెడ్డి, జమ్మి దేవేందర, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి సారంగపాణికి ముదిరాజుల మద్దతు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: న్యూ అశోక్ నగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ముదిరాజుల అలాయ్ బలాయ్ కార్యక్రమంలో అనుకోని అతిథిగా హాజరైన పద్మారావు గౌడ్ కార్యక్రమంలో ఉన్న ముదిరాజ్ నాయకులను బలవంతంగా బెదిరింపులకు పాల్పడి కండువాలు వేయడం జరిగింది. ఆ రోజు ముదిరాజ్ సంఘం నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరగలేదు. పిలువని పేరంటానికి అనుకొని అతిథిగా హాజరైన ఆయన న్యూ అశోక్ నగర్ సంఘం నాయకులు బీఆర్ఎష్‌లో చేరనట్టు అనేక సామాజిక మాధ్యమాల్లో మరియు పేపర్లో ప్రచురించడం జరిగింది అని తెలిపారు. ఇట్టి అబద్దపు ప్రచారాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. కాబట్టి ముదిరాజ్ సంఘం నాయకులు ఆ వార్తను ఖండించడం జరిగిందని అన్నారు. అశోక్ నగర్ ముదిరాజ్ సంఘం నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరలేదు. ముదిరాజ్ బిడ్డయిన మేకల సారంగపాణి ని సంఘం నాయకులు పూర్తి మద్దతు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఇలాంటి చౌకబారు మరోసారి రిపీట్ చేస్తే తగిన బుద్ధి చెప్పవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. పెద్ద మనుషులకు ఇచ్చే గౌరవాన్ని ఉందాతనంగా కాపాడుకోవాలి అని అన్నారు. ఇలాంటి అబద్దపు ప్రచారాన్ని మానుకోవాలని ముదిరాజ్ సంఘం తీవ్రంగా బిఆర్ఎస్ నాయకులను హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ అశోక్ నగర్ ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## యువతను ఆర్షిస్తున్న స్వతంత్ర అభ్యర్థి

### అంబర్‌పేటలో ఇంటింటి ప్రచారంతో శ్రీకాంత్ ముందంజ



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః ఏలక్షన్ ప్రచారంలో దూసుకుపోతున్న అంబర్ పేట నియోజకవర్గ యువ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్ దేవరుప్పుల. నియోజకవర్గంలో సుమారుగా 80,000 మంది యువకులు ఓటు హక్కు కలిగి ఉన్నారని వారు అందరూ తన గెలువుకు కత్తెర గుర్తుకే ఓటు వేసి గెలిపిస్తే నిరుద్యోగుల ఆకాంక్షను అమరవీరుల త్యాగాలను బడుగు బలహీన వర్గాల ఆశలను తాను నిర్వహిస్తానని నిరుద్యోగుల కోసమై కేసులు ఎదుర్కొంటున్నానని ఈ అంబర్పేట్ బిడ్డగా యువ న్యాయవాదిగా తనకు అవకాశం ఇవ్వాలని చట్టసభల్లో అంబర్పేట్ నియోజకవర్గ యొక్క సమస్యలను తన గొంతుగా వినిపిస్తానని ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

# ప్రజాసేవ మరచి కబ్జాల యావలో సుధీర్‌రెడ్డి

- దక్కన్ క్రానికల్ స్థలాన్ని టీఎన్ఆర్ సంస్థకు కట్టబెట్టిన సుధీర్‌రెడ్డి
- హాట్ పర్మిషన్‌తో ఎక్సైజ్ స్థలం స్వాహా
- దళితుల భూమి గుంజుకుని లేఅవుట్
- ప్రైవేటు భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు..ఎమ్మెల్యే కబంధ హస్తాల్లో ప్రభుత్వ స్థలాలు
- ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: కంచే చేను మేసిన విధంగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వాటిని కొల్లగొట్టాడని ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపించారు. సోమవారం ఎల్బీనగర్లోని బీజేపీ కార్యాలయంలో సామ రంగారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరీస్ భూములను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కబ్జా చేశాడు కాబట్టే తాను విసిరిన సవాల్కు ఆయన స్పందించలేదన్నారు. ఒక్క సిరీస్ భూములనే కాకుండా నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములన్నింటినీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చెర బట్టాడన్నారు. ప్రస్తుత చిత్రా లేవుట్ ప్రాంతంలో 2009లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దక్కన్ క్రానికల్ పత్రికా యాజమాన్యానికి 6,375 గజాల స్థలాన్ని కేటాయించిందన్నారు. అనివార్య కారణాల వల్ల సదరు సంస్థ ఆ స్థలాన్ని వినియోగించుకోలేక పోయింది. సదరు సంస్థ ఆస్తులను బ్యాంకులు అటాచ్ చేసుకున్నప్పటికీ, ప్రభుత్వ భూమి అయినందువల్ల ఈ స్థలాన్ని ఆర్థిక సంస్థలు స్వాధీనపరచుకోలేదన్నారు. ఆ సమయంలో హుడా ఛైర్మన్గా ఉన్న సుధీర్‌రెడ్డి తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని సదరు స్థలాన్ని టీఎన్ఆర్ అనే రియల్ ఎస్టేట్ సంస్థకు ధారాదత్తం చేశాడు. ఈ విషయంలో తనకు సంబంధం లేదని చెప్పడానికి వీల్లేదన్నారు. ఈ తతంగంలో అతని పాత్ర ఉందనడానికి పలు మీడియా సంస్థలకు సుధీర్‌రెడ్డి ఇచ్చిన ఇంటర్వ్యూలే నిదర్శనమన్నారు. సదరు స్థలాన్ని టీఎన్ఆర్ సంస్థ కొనుగోలు చేస్తే తప్పేముందని సుధీర్‌రెడ్డి వితండవాదం చేస్తున్నాడన్నారు. తాను హుడా ఛైర్మన్గా ఉన్న సమయంలో ప్రభుత్వ భూమిని ఓ రియల్ ఎస్టేట్కు ఎలా కట్టబెడతారో సుధీర్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సుధీర్‌రెడ్డి భూ దాహానికి అంతే లేదన్నారు.

**హాట్ పర్మిషన్తో కబ్జా..** మన్సూరాబాద్ డివిజన్లో సర్వే నెం. 51/2లో గల సుమారు రూ. 100 కోట్లకు పైగా విలువ గల ఎక్సైజ్ శాఖ స్థలాన్ని ఎమ్మెల్యే అనుచరులు స్వాహా చేసి షోరూంలను ఏర్పాటు కొరకు జీహెచ్ఎంసీకి దరఖాస్తు చేసుకున్నారన్నారు. కానీ, సదరు భూమి ప్రభుత్వ స్థలమని పేర్కొంటూ ఆ దరఖాస్తును జీహెచ్ఎంసీ తిరస్కరించిందన్నారు. దీంతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్థానిక జోనల్ కమిషనర్పై ఒత్తిడి తెచ్చి ఆ స్థలానికి హాట్ పర్మిషన్ ఇప్పించాడన్నారు. దీంతో ఆ స్థలంలో షోరూం వెలసిన మాట నిజమో కాదో ఎమ్మెల్యే ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. సదరు భూమి ఇప్పటికీ ధరణి పోర్టల్లో నిషేధిత జాబితాలోనే ఉందన్నారు. ఈ విధంగా ప్రజాసేవను మరచిన సుధీర్‌రెడ్డి కబ్జాల యావలో ఉన్నాడన్నారు.

**దళితుల భూమి గుంజుకుని లేఅవుట్..** హయత్నగర్ డివిజన్లోని అన్మగల్ హయత్నగర్లో సర్వే నెం. 255లో గతంలో దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూమిని ఎమ్మెల్యే ప్రోద్బలంతో ప్రభుత్వం గుంజుకుని లేఅవుట్లు చేస్తోందన్నారు. పేదలకు గూడు సౌకర్యం కల్పించాల్సిన టీఆర్ఎస్ ప్రభుత్వం గత ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన భూములను లాక్కుని రియల్ ఎస్టేట్ సంస్థగా మారిందన్నారు. ఓ వైపు నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతుండగా, ప్రభుత్వ భూములను మాత్రం ఎమ్మెల్యే స్వాహా చేశాడన్నారు. హయత్నగర్ డివిజన్లోని ఒక పార్కులో అపార్ట్మెంట్ నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకోగా సరూర్నగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. పార్కులో ఇంటి నిర్మాణం కోసం చేసుకున్న దరఖాస్తుకు ఎన్ఓసీ ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిదన్నారు. లింగోజిగూడ డివిజన్లో అవేర్ సొసైటీ ఆధ్వర్యంలోని సర్వే నెం. 37 నుంచి 45లలో గల హుడా అప్రూవ్డ్ లేఅవుట్లో 2,285 గజాల పార్కు స్థలం, దాని పక్కనే ఉన్నటువంటి అక్రమ లేఅవుట్లోని స్థలం కబ్జాకు గురవుతోందని కాలనీవాసులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎమ్మెల్యే ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆ స్థలాన్ని ఎమ్మెల్యే తన అనుచరునికి కట్టబెట్టాడని ఆరోపించారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే సుధీర్‌రెడ్డి కబ్జాలను ఒక వెబ్ సిరీస్ తీయవచ్చన్నారు. సుధీర్‌రెడ్డి భూకబ్జాలపై తాను న్యాయస్థానాలను ఆశ్రయిస్తానన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ భూములను చెరబట్టిన సుధీర్‌రెడ్డి గనుక మళ్లీ గెలిస్తే ప్రైవేటు భూములకు కూడా రక్షణ ఉండదన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే సుధీర్‌రెడ్డి భూ కబ్జాలన్నింటిపై చర్యలు తీసుకుంటామన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించి, కబ్జాకోరు, చీటర్ అయిన సుధీర్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనిపల్లి శ్రీనివాస్రెడ్డి, ఎల్బీనగర్ బీజేపీ కన్వీనర్ కత్తా రవీందర్గౌడ్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నీల ఆనంద్ కుమార్, మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమంలో విశ్వకర్మల పాత్ర ఎంతో ఉన్నది

## - తెలంగాణ ఉద్యమకారుడు నాగార్జున మధు

హయత్ నగర్, మేజర్ న్యూస్: నీళ్ళు, నిధులు, నియామకాల పేరుతో జరిగిన తెలంగాణ ఉద్యమం లో విశ్వకర్మ జాతి బిడ్డల పాత్ర ఎంతో ఉన్నదని తెలంగాణ ఉద్యమకారుడు నాగార్జున మధు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమానికి జీవం పోసిన మారోజు వీరన్న, ఆచార్య జయశంకర్ సార్, మలి దశ తొలి అమరుడు శ్రీకాంత్ చారి ఆత్మ బలిదానం తో ఉధృతం అయిన తెలంగాణ ఉద్యమం 1200 మంది అన్ని వర్గాల తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగుల ఆత్మా ర్పనం తరువాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కల ఫలించిందన్నారు. కేసీఆర్, హరీష్రావు ల రెచ్చగొట్టే ధోరణి తోనే అంత మంది నిరుద్యోగులు ఆత్మ బలిదానం చేశారని అన్నారు. ఈ తెలంగాణ బిడ్డల గోస చూసి చలించి పోయిన సోనియమ్మ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారన్నారు. ప్రస్తుత ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ఎంపిగా ఉన్న సమయం లో జాతీయ స్థాయి మీడియాలో తనకు ఉన్న పరిచయాలతో, ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ ప్రజలు ఎందుకు కోరుకుంటున్నారో అనే విషయం సోనియా గాంధీ గారికి అర్థం అయ్యేలా హిందూ పత్రికలో ఆర్టికల్స్ రాయించారన్నారు. అటువంటి గొప్ప వ్యక్తిని ఎల్ బి నగర్ నియోజక వర్గంలో గెలిపించే బాధ్యత ఎల్ బి నగర్ ప్రజలందరిది అని అన్నారు. మధు యాష్కీ గెలుపు ఎల్ బి నగర్ ప్రజలందరి గెలుపన్నారు. 2014 ఎన్నికల ప్రచారం లో కే సి అర్ వరంగల్ ప్రచార సభలో విశ్వకర్మ జాతి పౌరుల ఆర్థికాభివృద్ధి కోసం 250 కోట్లు నిధులు మంజూరు చేస్తా అని చెప్పి మోసం చేశాడు అని అన్నారు. ఆ నిధులు వస్తాయి అని భావించి తెలంగాణ వ్యాప్తంగా విశ్వకర్మ జాతి బిడ్డలు 15 మంది చొప్పున గ్రూప్స్ ఏర్పాటు చేసి బ్యాంక్ ఖాతాలు ఓపెన్ చేశారు అని అన్నారు.కానీ రెండు సార్లు అధికారం లోకి వచ్చిన కే సి ఆర్ మొండి చెయ్యి చూపెట్టారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మన బాధలు అర్థం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ..తన మేనిఫెస్టో పలు హామీ లు ఇచ్చిందని అన్నారు. 1.విశ్వకర్మ కార్పొరేషన్



ఏర్పాటు చేసి సరిపడా నిధులు మంజూరు. 2.చేతి వృత్తిదారుల పించన్ 50 ఏళ్లకు వర్తింపు. 3.90 శాతం ప్రభుత్వ సబ్సిడీ తో టూల్ కిట్స్ ప్రభుత్వం అందజేస్తుంది. 4.వృత్తి బజార్ పేరుతో ప్రతి మండలము లో 50 దుకాణాల షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారుల కు కేటాయింపు. 5.పట్టణ ప్రాంతాల్లో షాప్ ల ఏర్పాటు కోసం భూమి కేటాయింపు 6.అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అందులో భవన నిర్మాణ కార్మికులు అయిన వడ్రంగి వృత్తి దారులకు భాగస్వామ్యం కల్పించుట.ఇవ్వే కాకుండా అదనంగా ఆరు గ్యారంటీ స్కీం లను కూడా కాంగ్రెస్ పార్టీ అమలు చేయనుందని అన్నారు. తెలంగాణ లో నీ 25 లక్షల మంది విశ్వకర్మ బిడ్డలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కు ఎల్ బి నగర్ లో నీ 30 వేల మంది విశ్వకర్మ ఓటర్లు ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ గారికి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## షాపూర్ నగర్ మార్కెట్‌లో ప్రచారం చేసిన బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఈ నెల 30 న జరిగె ఎన్నికల్లో ఈవీఎం బ్యాలెట్ లో ఒకటో నంబర్ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, గెలిపించాలని ఓటర్లను బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే రామచంద్రగౌడ, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ గౌడ, నాయకులు దుర్యోధన్ రావ్, నాగిళ్ల శ్రీనివాస్, చౌడ శ్రీనివాస్, పత్తి రఘుపతి,రాజేష్ మిశ్రా, సాయి జైవంత్, రాం బాటి, రాజేష్ యాదవ్, రాజేష్ జైన్, మంగళ్, పన్నాలల్ బాటి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కేంద్రప్రభుత్వ అభివృద్ధిని ప్రతీ ఇంటికి వివరించి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని, ఈ ఎన్నికలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. సోమవారం షాపూర్ నగర్ మార్కెట్ లో ప్రచారం చేసిన బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 30 న జరిగె ఎన్నికల్లో ఈవీఎం బ్యాలెట్ లో ఒకటో నంబర్ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే రామచంద్రగౌడ, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ గౌడ, నాయకులు దుర్యోధన్ రావ్, నాగిళ్ల శ్రీనివాస్, చౌడ శ్రీనివాస్, పత్తి రఘుపతి,రాజేష్ మిశ్రా, సాయి జైవంత్, రాం బాటి, రాజేష్ యాదవ్, రాజేష్ జైన్, మంగళ్, పన్నాలల్ బాటి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యారంటీ పథకాలతో ప్రజల సంక్షేమం : కొలన్ హన్మంత్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజల సంక్షే మం సాధ్యమవుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి దూలపల్లి రోడ్ షో ముగిసిన అనంతరం బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ అందరి సంపూర్ణ మద్దతు తెలపాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గారెంటీలను వివరించి, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి భూపతి రెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, సాధుయాదవ్, కుమార్ యాదవ్, వేణు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపోలో క్యాన్సర్ సెంటర్స్, క్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పురుషుల దినోత్సవం






హైదరాబాద్, మేజర్ న్యూస్ : అపోలో క్యాన్సర్ సెంటర్స్, క్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఘనంగా నిర్వహించారు. అనంత్ అనే ప్రత్యేకమైన థీమ్ తో ఈ ఈవెంట్ జరిగింది. అనంత్ 'ఇవన్నీ నిర్వహించినందుకు ధన్యవాదాలు' అంది. ఫ్యామిలీ పట్ల పురుషులకు ఉండే భక్తి, సమాజానికి వారు చేస్తున్న అపారమైన కృాఎషిని ఈ వేడుకలలో జ్ఞాపకం చేసుకున్నారు. పురుషుల అంకితభావం, సపోర్ట్, వారి చుట్టూ ఉన్న ప్రపంచానికి వారు తీసుకువచ్చే సానుకూల ప్రభావాన్ని గుర్తించే రోజు ఇది.శాంత బయోటెక్ వ్యవస్థాపకుడు కేఐ వర్రప్రసాద్ రెడ్డితో సహా సమాజాన్ని గణనీయంగా ప్రభావితం చేసిన కొందరు దిగ్గజ వ్యక్తులను సత్కరించారు. వీరిలో భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆర్ సుభాష్ రెడ్డి, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ జీవీ రెడ్డి, ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ (హైదరాబాద్) డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, మాజీ పోలీసు కమిషనర్ (హైదరాబాద్) సీవీ ఆనంద్, ప్రగతి ప్రింటర్స్ సీఈవో నరేంద్ర పరుచూరి, ఆదిత్య కన్‌స్ట్రక్షన్స్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ వీ కోట రెడ్డి,డార్విన్ బాక్స్ సహ వ్యవస్థాపకుడు రోహిత్ చెన్నమనేని తదితరులను ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సంగీతారెడ్డి సత్కరించారు.ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ సెంటర్స్ డైరెక్టర్ డాక్టర్ పీ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ సమాజంపై పురుషులు చూపే ప్రభావంపై దృాఎష్టి సారించడం మా ప్రయత్నం అన్నారు. ఒక తండ్రిగా,కొడుకుగా, బ్రదర్ గా, ఫ్రెండ్ గా పురుషుడి రోల్ ఎనలేనిదన్నారు. పురుషుల విజయాలను ఈ సందర్భంగా అభినందిస్తున్నామని తెలిపారు.ొన్ని సంవత్సరాలుగా మహిళా దినోత్సవం, బాలల దినోత్సవం తదితర రోజులను జరుపుకుంటున్నామని తెలిపారు. వారందరిని గౌరవిస్తున్నామని, అందుకు వారు పూర్తిగా అర్హులని పేర్కొన్నారు. ఒక్కోసారి మిమ్మల్ని పట్టించుకునే పురుషుల గురించి ఆలోచించడం చాలా ముఖ్యమన్నారు. ప్రేమ, సంరక్షణ, కరుణకు స్త్రీ ప్రతీక అన్నారు. కానీ ఒక్క విషయం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పురుషులు కూడా ప్రేమకు అర్హులు అన్నారు. కుటుంబం కోసం సొంత అవసరాలను త్యాగం చేస్తారన్నారు. తమ భావోద్వేగాలను నియంత్రించుకుంటారని పేర్కొన్నారు. ఎప్పుడూ కుటుంబం సంతోషంగా ఉండేలన్న తపనతో ఉంటారని తెలిపారు. పురుషులు బహిరంగంగా ఏడవకపోవచ్చు, కానీ ఒంటరిగా గదిలో కూర్చుని ఏడవవచ్చన్నారు. ఈ విషయంపై అభినందించాలన్నారు. నేను ఎప్పుడూ ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ అని చెప్పనన్నారు.ేవుడు రెండు ఆత్మలను సృాఎష్టించాడని తెలిపారు. మనం ఆ సమతుల్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఇద్దరికీ వేర్వేరు రంగాలలో బలాలు ఉన్నాయన్నారు. ఇద్దరూ కలిసి పనిచేయడం, ఒకరిని ఒకరు అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. నా బిడ్డ క్యూర్ ఫౌండేషన్ 2003లో పుట్టిందన్నారు. ఈ ఇరవై ఏళ్లలో ఇది సంతోషకరమైన ప్రయాణమన్నారు. అపోలో హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ సపోర్ట్ తో క్యూర్ ఫౌండేషన్ కింద పేద రోగులను పూర్తి ఉచితంగా చూసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా పిల్లల క్యాన్సర్ రోగులను ఆదరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రయత్నంలో నాకు చాలా మంది సపోర్ట్ చేస్తున్నారని చెప్పారు. గోల్ఫర్ కమ్యూనిటీ దీనికి అధికంగా సపోర్ట్ చేస్తుందన్నారు.సెలబ్రిటీలు, మోడల్‌లు, ఏస్ గోల్ఫ్ క్రీడాకారులు, బాల్య క్యాన్సర్‌లు నయం చేయగలవని, పిల్లలు ఇతర వ్యక్తుల మాదిరిగానే సాధారణ జీవితాన్ని గడపగలరని ప్రచారం చేసే గొప్ప కారణం కోసం ర్యాంప్‌పై క్యాన్సర్‌తో ఉన్న వారితో నడిచారు. టాలీవుడ్ బ్యూటీస్ వైష్ణవి చైతన్య, మధు షాలిని ర్యాంప్ పైకి వచ్చారు. డిజైనర్ నీతా లుల్లా కూడా ఉన్నారు. స్టాండ్ అప్ కమెడియన్ రోహిత్ స్వైన్ ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ క్రూసేడర్స్ గోల్ఫ్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు.

## కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తజనం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలోకార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు. సోమవారం ఉ.4 గం.ల నుండి నిరంతరాయంగా శ్రీ స్వామి వారి దర్శించుకోవడానికి, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు టీవీ, రుదభ్రిశేకములు జరిపించుకొనుటకు, శ్రీ స్వామి వారి పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించడానికి, కార్తీక దీపారాధన చేయడానికి సుమారు 30000 మందికి పైగా భక్తులు తరలి వచ్చారు.ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలుగకుండా ఆలయ కార్యనిర్వహణధికారి, చైర్మన్, ధర్మకర్తలు, ఆలయ అర్చక, సిబ్బంది అందరూ ప్రసాదములు అందుబాటులో యుంచి ప్రత్యేక క్యూ లైన్లను ఎర్పాటు చేయడం, భక్తుల అభీష్టము మేరకు పూజలు, హోమాలు, పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. సా. 7 గం.లకు ఆకాశ దీపారాధన కార్యక్రమము ఎర్పాటు చేయడం జరిగింది . భక్తులకు ఆహ్లాదము పంచడానికి సాంకృాఎతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు అందని సంక్షేమ పథకాలు : కె.పి.విశాల్‌గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని అర్హులైన వారికి ఇళ్ల కేటాయింపు చేపట్టకుండా స్థానికేతరులకు, ఇళ్లు ఉన్న వారికే డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారని, ఇళ్ల కేటాయింపు చేపట్టడంలో స్థానిక ఎమ్మెల్యే హస్తం ఉందని కె.పి.విశాల్గౌడ్ ఆరోపించారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, ఇంద్రసింగ్ నగర్, వాణినగర్, మహేంద్రనగర్, కాకతీయ నగర్, మాణిక్యనగర్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్గౌడ్ పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్గౌడ్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఎవరికైనా వచ్చాయా అని ప్రశ్నించారు. ఇళ్లు ఉన్న వారికే డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారని అన్నారు. దళితబంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు పథకాలు ఎవరికైనా వచ్చాయా అని ప్రజలను అడిగారు. మాటల గారడీతో పూట గడుపుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలంటే ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, ఐలయ్య, హరికృాఎష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి తిరుగులేదు : మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గంలో బీజేపీ, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలుపు కొరకు ఆదివారం కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని హుడా ట్రక్ పార్క్ మైదానంలో అశేష జనసమూహం నడుమ విజయ సంకల్ప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జాతీయ అధ్యక్షులు జె.పి నడ్డా, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఎంఆర్పియస్ అధ్యక్షులు ముంద కృాఎష్ణ మాదిగ హాజరైయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పక్కా బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే విడుదలైన మానిఫెస్టోకు అనూహ్య స్పందన లభించిందని తెలిపారు. బీసీ అభ్యర్థినే తెలంగాణ ముఖ్యమంత్రి అనే హామీ మెజారిటీ బీసీలకు మంచి జోష్ అందించిందని అన్నారు. విజయ సంకల్ప సభతో తమ సత్తా ఏమిటో బీఆర్ఎస్ పార్టీకి చూపించామని అన్నారు. ఈసారి బిజెపితో కలిసి వస్తున్న మిత్రపక్షమైన జనసేన పార్టీ అభ్యర్థలను తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా విద్యావంతుడు, సేవా ఆధ్యాత్మిక రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్న మంచి మనిషి కూకట్ పల్లి ఉమ్మడి జనసేన పార్టీ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజారంజక పాలనను అవినీతి రహిత పాలనను అందిస్తున్న నరేంద్ర మోదీ కలను సాకారం చేయాలని డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కాంతారావు ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం సభను పెద్ద ఎత్తున విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ఆయన పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యరావు, రాజేశ్వరరావు, మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు హరీష్ రెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెవైయం నేతలు, డివిజన్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, జనసైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ... ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృాఎద్ధిని చూసి మరోసారి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.సోమవారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృాఎద్ధి మీ కళ్ళ ముందే ఉందని, ఎమ్మెల్యే గాంధీ చేసిన అభివృాఎద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృాఎద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నామని తెలిపారు.కారు గుర్తుకు ఓటు వేయాలని చెబుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ మేనిఫెస్టో పత్రాలను పంచుతూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





పద్మశాలీలు అందరూ ఐక్యంగా ఉండి బీసీ కులాలతో కలసి రాజకీయంగా ఎదగాలని పద్మశాలి అభ్యర్థి ఎలక్షన్లలో పోటీచేస్తే గెలిపించుకోవాలని, పద్మశాలి అభ్యర్థిలేనిచోట ఇతర బీసీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని,దీంతో రాజకీయంగా పద్మశాలీలు ఎదగవచ్చునని అఖిల భారత పద్మశాలిసంఘం కోశాధికారి కొక్కుల దేవేందర్(రిటైర్డ్ గ్రంథాలయ ఉద్యోగుల నేత) పద్మశాలి ఆత్మీయసమ్మేళనంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ముషీరాబాద్‌లోని హెరిటేజ్ ఫంక్షన్ హాల్లో జరిగింది. పద్మశాలీసామాజిక వర్గం ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్‌కు మద్దతు తెలిపారు.
–ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## జనంతో నాయకుడు..జనంలో నాయకుడు.. జనం వెంట నాయకుడు



హైదరాబాద్, మేజర్ న్యూస్: బీజేపీ స్టేట్ లీడర్..హిందూ టైగర్..ధర్మ పరిరక్షకుడు డాక్టర్ చికోటి ప్రవీణ్.. సామాన్యుడి లెక్క..మెట్రోలో ప్రయాణించారు. మెట్రో ప్రయాణికులతో ముచ్చటిస్తూ బేగంపెట్ నుంచి మియాపూర్ వరకు ప్రయాణాన్ని సాగించారు. పెద్ద సెలెబ్రిటీ , బీజేపీ స్టేట్ లీడర్, హిందూ టైగర్ చికోటి ప్రవీణ్ మెట్రో స్టేషన్ లోకి రాగానే ప్రజలు , ప్రయాణికులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. పెద్ద సెలెబ్రిటీ సామాన్యుడి లెక్క మెట్రో రైల్ ఎక్కడం గొప్ప విషయం అని అన్నారు. చికోటి ప్రవీణ్ తో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు.

# హ్యాట్రిక్ సీఎం కేసీఆర్

- ఎవరెన్ని కుట్రలు చేసినా టిఆర్ఎస్ గెలుపు ఖాయం
- మూడోసారి కెసిఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారు
- రైతుబంధు నిలిపివేయడం దుర్మార్గమైన కుట్ర
- రైతుల పాలిట రాబందు రెడ్డిగా మారిండు
- బిఆర్ఎస్ సీనియర్ నేత డా. దాసోజు శ్రవణ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతురుణమాఫీ పథకాలకు దాదావు లక్ష కోట్ల రూపాయిలు ఖర్చు చేశారు కేసీఆర్. గిట్టుబాటు ధరలు, వుష్కలంగా సాగునీరు, 24 గంటల ఉచిత కరెంట్, రైతు వేదికలు ఇలా అద్భుతమై రీతిలో రైతులకు కేసీఆర్ అండగా వుంటే ఇది చూసి ఓర్వలేని రేవంత్ కాంగ్రెస్, బిజేపీతో కుమ్మక్కై ఎన్నికల కమీషన్ పై ఒత్తిడి తెచ్చి దుర్మార్గంగా వ్యవహరించింది. చిల్లర రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ లక్షలాది రైతుల జీవితాలతో చెలగాటమాడడం అన్యాయం. లేఖ రాసిన రేవంత్ రెడ్డి సిగ్గు శరం లేకుండా ఇది తన లేఖ కాదని దాటవేత ధోరణిని ప్రదర్శిస్తుండు. మూడో తారీకు తర్వాత కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి ఆయన తర్వాత రైతుబంధు పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుంది. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. కుటిల రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ కు తెలంగాణ ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం. రైతుబంధుపై కాంగ్రెస్ పార్టీ మళ్ళీ పెద్ద కుట్ర చేస్తోంది. తన రక్తాన్ని చెమటగా మార్చి అన్నం పెట్టె రైతన్నకు భరోసా కేసీఆర్ రైతుబంధు లాంటి పథకం అమలు చేస్తుంటే మరోపక్క రేవంత్ నేతృాఎత్వంలోని కాంగ్రెస్, బిజేపీతోకుమ్మక్కై రైతు నోట్లో మన్నుకొడుతూ రైతుబంధుని నిలిపివేసే దుర్మార్గమైన కుట్ర చేస్తోంది. దయచేసిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బిజేపీ కుట్రలకు తగిన గుణపాఠం చెప్పాలి అని కోరారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుభీమా, రైతుబంధు, రైతురుణమాఫీ పథకాలకు దాదావు లక్ష కోట్ల రూపాయిలు ఖర్చు చేశారు కేసీఆర్. గిట్టుబాటు ధరలు, వుష్కలంగా సాగునీరు, 24 గంటల ఉచిత కరెంట్, రైతు వేదికలు ఇలా అద్భుతమై రీతిలో రైతులకు కేసీఆర్ అండగా వుంటే ఇది చూసి ఓర్వలేని రేవంత్ కాంగ్రెస్, బిజేపీతో కుమ్మక్కై ఎన్నికల కమీషన్ పై ఒత్తిడి తెచ్చి దుర్మార్గంగా వ్యవహరించింది. రైతుబందు వస్తే రేవంత్ ఎందుకు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారు ? రైతులు చల్లాగా వుంటే రేవంత్ రెడ్డికి ఎందుకు కడుపుమంట ? రేవంత్ రెడ్డి ఎందుకు రైతు బంధుని ఆపే కుట్ర చేస్తున్నాడు ? అని ప్రశ్నించారు. రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలని కోరుతూ టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మాణిక్ రావ్ ఠాక్రే అక్టోబర్‌లో భారత ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించారు. దీంతో కేసీఆర్ గారు రైతుబందు నిరంతరంగా సాగే పథకం. రైతులు విత్తనాలు వేసే ఈ సమయంలో వాళ్లకి అప్పులు, వడ్డీ బెడద లేకుండా వుండాలంటే ఖచ్చితంగా పథకం అమలు కావాలని ప్రజంటేషన్ ఇవ్వడంతో ఈసీ అనుమతి ఇచ్చింది. ఈ అనుమతి రాగానే రేవంత్ రెడ్డి మళ్ళీ రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని ఈసీకి లేఖ రాశారు. తాజాగా టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ కూడా రైతు బంధుపై ఫిర్యాదు చేశారు. చిల్లర రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ లక్షలాది రైతుల జీవితాలతో చెలగాటమాడడం అన్యాయంఅని మండి పడ్డారు. రైతు బంధు సొమ్ము పంపిణీని కాంగ్రెస్ నేతలు ఎలా అడ్డుకున్నారో ఆధారాలతో సహా మీడియాకు చూపించారు. లేఖ రాసిన రేవంత్ రెడ్డి సిగ్గు శరం లేకుండా ఇది తన లేఖ కాదని దాటవేత ధోరణిని ప్రదర్శిస్తున్నారు. నిజంగా రేవంత్ రెడ్డికి దమ్మువుంటే లేఖరాశామని ఒప్పుకోవాలి. దొంగ రాజకీయాలు ఎందుకు ? నిన్నటి వరకూ రేటంత రెడ్డిగా వున్న రేవంత్.. ఈ రోజు రైతుల పాలిట రాబంధు రెడ్డిగా మారిండు అని ధ్వజమెత్తారు. గతంలో ప్రాజెక్టు నిర్మాణం చేస్తుంటే కోర్టులో కేసులు వేసి అడ్డుకుంది కాంగ్రెస్ పార్టీ. 24 కరెంట్ ఇస్తామంటే ఇవ్వలేరని అపహాస్యం చేశారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ మొదటినుంచి రైతులకు అండగా చేపట్టే కార్యక్రమాలకు అడ్డుతగులుతూనే వుంది. అసలు రైతులు ఆనందంగా వుంటే రేవంత్ కాంగ్రెస్ కి వచ్చే నష్టం ఏమిటి ? చిల్లర రాజకీయాల కోసం రైతుల నోట్లు ఎందుకు మన్నుకొడుతున్నారు ? అని ప్రశ్నించారు. రైతుబంధుని ఆపు చేయించిన రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు గల్లాపట్టి నిలదీయాలి. రైతుబంధు నిలిపివేశారని ఎందుకు లేఖరాశారో ప్రశ్నించాలి. కౌలు రైతులకు, భూయజమానులకు ఇద్దరికీ కూడా ఒకే ఎకరం మీద డబ్బులు ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్ ఇద్దరినోట్లో మన్ను కొట్టే కుట్ర చేస్తోంది. రైతుబంధుని భూస్థాపితం చేసే కుట్ర చేస్తోంది కాంగ్రెస్. ఐతే ఇది మూడు రోజు ఆగొచ్చు. మూడో తారీకు తర్వాత కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి ఆయన తర్వాత రైతుబంధు పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుంది. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. కుటిల రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ కు తెలంగాణ ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం అని స్పష్టం చేశారు.

## రెండు రోజులు మద్యం దుకాణాలు బంద్ - హయత్ నగర్ ఎక్సైజ్ సీఐ టి.లక్ష్మణ్ గౌడ్



హయత్ నగర్, మేజర్ న్యూస్: సాదారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మంగళవారం సాయంత్రం 5 గంటలకు హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అన్ని వైన్ షాప్స్, బార్ షాప్స్ మరియు కల్లు దుకాణాలను మూసివేస్తామని హయత్ నగర్ ఎక్సైజ్ సీఐ టి.లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. పోలింగ్ ముగిసే వరకు ఈ నిభందనలు అమలులో ఉంటాయని వీటిని ఉల్లంఘిస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘించి నట్లుగా భావించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీటికి సంబంధించిన ఆదేశాలను ఇప్పటికే లిక్కర్ యజమానులకు లిఖిత పూర్వకంగా అందజేశామని ఇచ్చిన గడువుకు ముందే షాప్స్ మూయడానికి సహకరించాలని ఆయన లైసెన్స్ దారులకు విజ్ఞప్తి చేశారు. రేపటి నుంచి ప్రత్యేక బృాఎందాలు గస్తీ నిర్వహిస్తాయని మద్యం షాప్స్ దగ్గర ఎవ్వరూ ఉండకూడదని హెచ్చరించారు. మీ పిర్యాదులు ఎక్సైజ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2523 ద్వారా తెలియజేయవచ్చని హయత్ నగర్ ఎక్సైజ్ సీఐ టి.లక్ష్మణ్ గౌడ్ తెలిపారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలి అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ హాయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చెందిందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి కొంపల్లి క్రాస్ రోడ్ మీదుగా దూలపల్లి చేరుకొని రోడ్ షో నిర్వహించి, అక్కడ జాతిపిత మహాత్మ గాంధీ, రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ ల విగ్రహాలకు పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ అందరి సంపూర్ణ మద్దతు తెలపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గారెంటీలను వివరించి, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ నగర్ సమస్య పరిష్కారం కావాలంటే జాబ్‌లో కాంగ్రెస్ రావాలి- గాజుల కిషోర్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్ అత్యధిక మెజార్టీ తో గెలుపొందుతారని యూసుఫ్ గూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల కిషోర్ పేర్కొన్నారు. సోమవారం యూసుఫ్ గూడా లో మాట్లాడుతూ వర్షం పడితే శ్రీకృాఎష్ణ నగర్ మూసీ నదిలా ప్రవహించే పరిస్థితి ప్రపంచం అంతా తెలుసని, ఎన్నో ఏళ్లగా ఏ ప్రభుత్వం కూడా దీని కోసం పట్టించుకోవడం లేదని, వర్షం పడితే నరకం కనబడతుందని, ఇప్పటికైనా ఈ పరిస్థితి మారడానికి కాంగ్రెస్ పార్టీ గెలవాలని ప్రజలు అనుకుంటున్నట్టు పేర్కొన్నారు. కాంగ్రెస్ తోనే అభివృాఎద్ధి సాధ్యమని కిషోర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే కొట్లాడైన మొదటి ప్రాధాన్యత గా శ్రీకృాఎష్ణ నగర్ సమస్య పరిష్కరిస్తా అన్నారు.

## బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రంగారెడ్డి నగర్ డివిజన్, గిరి నగర్, గురుమూర్తి నగర్, గూడెన్ మెట్, ఎపిహెచ్బి కాలనీ, బిజెఆర్ కాలనీ, సోమవారం ఇందిరాగాంధీ నగర్ బస్తీల్లో, చింతల్ 128 డివిజన్ భగత్ సింగ్ నగర్ లో ప్రచారం చేసిన బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఈ నెల 30 న జరిగె ఎన్నికల్లో ఈవీఎం బ్యాలెట్ లో ఒకటో నంబర్ కమలం వువ్వు గుర్తుకు ఓటేసి, గెలిపించాలని ఓటర్లను కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక.. రంగారెడ్డి నగర్ నుండి ప్రశాంత్ నగర్ వరకు ఐడీపీఎల్ స్థలం మీదుగా రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే రామచంద్ర గౌడ, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ గౌడ, నాయకులు సదానందం, గరిగే శేఖర్, మోతె శ్రీనివాస్, పరుష వేణు, పత్తి సతీష్, వెంకట్, జగన్ మోహన్ రావ్, మధు, జితేందర్ రెడ్డి, అశోక్, లావణ్య, మణికంత, జూల సందీప్, సంజయ్, ఈశ్వర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాపుల మధ్య చిచ్చు పెడుతున్నారు




జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కెపి వివేకానంద కాపుల మధ్య చిచ్చు పెడుతున్నారని, తోట చంద్రశేఖర్ జనసేనతో తెగతెంపులు చేసుకొని కెసిఆర్ కాళ్ళ దగ్గర మోకరిల్లినప్పుడే, కాపులతో సంబంధం తెగిపోయిందని అన్నారు. 2000 స్థలాన్ని కావులకు ఇస్తామని మోసం చేసి, మళ్ళీ ఎట్లా ఓట్లు అడుగుతున్నారని అన్నారు. కావు కులదేవుడు శ్రీకృాఎష్ణదేవరాయల విగ్రహాలను కూల్చినటువంటి ఘనత ఈ బీఆర్ఎస్ పార్టీదన్నారు. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయిన వాళ్లతో మాట్లాడించడం కాదు, కావులకు నువ్వేం చేసావో చెప్పు అని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకే కూన శ్రీశైలం గౌడ్ కు మద్దతు ఇచ్చాంమని, కుత్బుల్లాపూర్ లో పవన్ కళ్యాణ్ అడుగుపెట్టగానే వార్ వన్ సైడ్ అయిపోయింది. సాక్షాత్తు పవన్ కళ్యాణ్ చెప్పారు కూన శ్రీశైలం గౌడ్ కు ఓటేస్తే పవన్ కళ్యాణ్ కు ఓటేసినట్టేనని తెలిపారు. కావులంతా కుత్బుల్లాపూర్ లో కూన శ్రీశైలం గౌడ్ తో ఉన్నారని అన్నారు. వచ్చే నెల మూడో తేదీన తెలిపే ఫలితాల్లో కుత్బుల్లాపూర్ లో బిజెపి గెలుపు ఖాయంమని అన్నారు. ఈ కార్యక్రమంలో కావు సంఘం నాయకులు సత్తి ఏసుబాబు, వుప్పాల మధు, పక్కల దుర్గారావు, సత్యనారాయణ, గోరిశెట్టి శ్రీనివాసరావు, పూర్ణ చంద్రరావు, కొట్టే రమణ, సత్యనారాయణరావు, ఏ సుబ్రహ్మణ్యం, నాగమనేంద్రరావు, రమేష్, బాలాజీ, వీరేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉంటా ఆశీర్వదించండి

## పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబడుగుల కష్ట నష్టాలు తెలిసిన వాడిని బిసి బిడ్డను అందరికి అందుబాటులో ఉంటాను హస్తం గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వది గెలిపించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదు యాష్కి గౌడ్ కోరారు. తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని గుర్తించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉందని అందుకోసం రాష్ట్రంలో కాంగ్రె స్ పార్టీని అధికారంలోకి తేవడానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం రాత్రి వనస్థలి మహిళా మండలి ఆధ్వర్యంలో జరిగిన పద్మాశాలిఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మధు యాష్కి గౌడ్ పాల్గొని ఎల్బీనగర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల సాధన కోసం ముందుకు సాగుతానన్నారు. వనస్థలిపురం పద్మశాలి సంఘం అధ్యక్షుడు మ్యాన సత్యనారాయణ, కర్నాటి శ్రీనివాస్, వనస్థలిపురం మహిళా మండలి అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ ఉమాశ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఎస్. శ్రీనివాస్‌లు పాల్గొని బడుగు బలహీనవర్గాల నాయకులు, బిసి నేత మధుయాష్కి గౌడ్ గెలుపు ఈ సమాజానికి ఎంతో అవసరమని ఆయన గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

### శ్రీ భవాని శంకరాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

శివ నామస్మరణతో మారుమ్రోగిన శివాలయం



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ విశాఖ శ్రీ శారద పీఠ పాలిత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ సముదాయంలో శ్రీ భవాని శంకరాలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం ఉదయం 4.00 లకు నమక చమక సహిత మహాన్యాస పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు నేతి దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంవత్సరం మొత్తం దీపారాధన చేసిన ఫలితాన్ని పొందేలా 365వత్తులతో కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెల్లవారుజామునుంచే భక్తులు స్వామివారి దర్శించేందుకు బారులు తీరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యవర్గ సభ్యులు సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా 'ఆరాధన' 28వ వార్షికోత్సవం..



ఆరాధన 28వ వార్షికోత్సవం త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.జస్టిస్ బి.శేషశయనారెడ్డి, రేలంగి నరసింహారావు,జి.హనుమంతరావు ,చిల్లారాజశేఖర్‌రెడ్డి,విశ్వశ్రీ గుదిబండి వెంకటరెడ్డి,లంక లక్ష్మీనారాయణ, పి.ఉమర్‌ఖాన్,డా.వి.బి.వసంతరాయలు,బీరం ఇందిరారెడ్డి,తిరుమల చంద్రశేఖర్ అతిథులుగా హాజరయ్యారు.సినీనటుడు జీవీనారాయణరావు –అక్కినేని జీవిత సాఫల్యపురస్కారం ప్రదానం చేసారు..జేఎల్ శ్రీనివాస్, ఎం.నాగరాజు, శ్రీశైలమ్ యాదవ్,పొట్లపల్లి స్వరూప,కే. విజయలక్ష్మిలకు–ఆరాధన జీవిత సాఫల్యపురస్కారాలను ప్రదానం చేసారు.పలు ఛానల్ న్యూస్ రీడర్లకు ఆరాధన 28వ టీవీ పురస్కారాలను ప్రదానం చేసారు.ఈ సందర్భంగా సినీసంగీత విభావరిని నిర్వహంచారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# బిఎన్‌రెడ్డినగర్‌లో బిజెపి విస్తృత ప్రచారం

## ఎల్బీనగర్‌లో బిజెపి జెండా ఎగుర వేస్తాం

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజల ఆశీస్సులతో ఎల్బీనగర్‌లో బిజెపి జెండా ఎగుర వేస్తామని బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గం పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్‌లో బిజెపి శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా సోమవారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్ధి సామ రంగారెడ్డి, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, స్వామి వివేకానంద పార్క్, రాజీవ్‌గాంధీ పార్క్‌లో వాకర్స్‌ను కలిసి బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ సందర్బంగా కార్పోరేటర్ మాట్లాడుతూ బిజెపి ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని, ప్రజల ఆశీర్వాదంతో ఎల్బీనగర్‌లో బిజెపి జెండా ఎగురవేస్తామన్నారు. కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బిజెపిని గెలిపించాలని ఈ సందర్బంగా కార్పోరేటర్ కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నవకిషోర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, శంకరయ్యగౌడ్, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శరత్‌కుమార్, సంగమేశ్వర్, జైపాల్‌రెడ్డి, రవిశంకర్, కామేష్, చందు, మదుసూదన్‌రెడ్డి, గోపి, వెంకట్‌రెడ్డి, మదు, మహిపాల్‌రెడ్డి, కలాచైతన్య, సందీప్, కిషోర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్‌బాగ్ ఫ్లోర్‌మిల్ పరిసరాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃతాను చేపట్టిన అభివృద్ధి పనులే తనను మూడోసారికూడ తననే స్థానిక ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని,కార్వాన్‌లో మజ్లీస్ పార్టీ మరోసారి ఘన విజయం సాధించడం తథ్యమని కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. కాదర్‌బాగ్,ఫ్లోర్‌మిల్, ఇందిరానగర్,బహద్దూర్ గంజ్ కాలనీ, పారామౌంట్ క్లాసిక్ ,లక్ష్మినగర్ పలు బస్తీల్లో స్థానిక ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా స్థానిక మజ్లీస్ పార్టీ నేతలు,బస్తీవాసులతోకలిసి బస్తీల్లో పర్యటించి,ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## అహ్మద్‌నగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃనాంపల్లి నియోజకవర్గంలోని అహ్మద్‌నగర్ డివిజన్‌లోని పి.ఎస్.నగర్,కోటమ్మ బస్తీ, పోచమ్మ బస్తీ ప్రాంతాల్లో నాంపల్లి బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఇంటింటికివెళ్ళి ఏన్నికల ప్రచారం నిర్వహించి, వచ్చే ఏన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలంటూ స్థానికులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు,పార్టీ కార్యకర్తలు,మహిళా నాయకులు పాల్గొన్నారు.

### నాన్నను ఆశీర్వదించండి.. అభివృద్ధికి సహకరించండి : కేపీ. విధాత్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నాన్నను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీ గెలిపించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరించండని, నాన్నకు ఒక అవకాశం ఇవ్వాలని, బిఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద తనయుడు కేపీ. విధాత్ ప్రతి ఇంటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఆదివారం సాయంత్రం 131 డివిజన్లోని పలు కాలనీలలో కేపీ.విధాత్ మాజీ కార్పొరేటర్ కే.ఎం.గౌరీష్ తో కలిసి కుత్బుల్లాపూర్ అభివృాఎద్ధి ప్రదాత, బిఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద గెలుపును ఆకాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలలో కలియ తిరుగుతూ తన తండ్రి కేపీ.వివేకానంద చేసిన అభివృాఎద్ధిని ప్రజలకు తెలియజేస్తూ ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# వనస్థలిలో మొదలైన క్రిస్మస్ సందడి

## కారమెల్ బేకరీలో క్రిస్మస్ కేక్ మిక్స్ కార్యక్రమం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః వనస్థలిపురంలో క్రిస్మస్ సందడి మొదలైంది. వనస్థలిపురంలోని కారమెల్ బేకరీలో క్రిస్మస్ ని పురస్కరించుకొని కేక్ మిక్స్ కార్యక్రమం చేపట్టారు. వివిధ రకాల కేక్ మిక్స్‌తో కేకును తయారు చేసే మిక్స్‌ని ప్రదర్శించారు. ఈ మిక్స్‌లో వివిధ రకాల పదార్ధాలను, డ్రై ఫ్రూట్స్‌ను వినియోగించారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని వనస్థలిపురంతో పాటు పరిసర ప్రాంత వాసులకు నాణ్యమైన, శుచి శుభ్రతతో కూడిన వివిధ రకాల కేక్‌లను అందించాలనే సంకల్పంతో కేక్ మిక్స్ కార్యక్రమం చేపట్టామని బేకరీ నిర్వాహకులు సుబ్బారెడ్డి తెలియజేశారు. వనస్థలిపురంలోని గణేష్ టెంపుల్ – ఎస్‌బిహెచ్ రోడ్డులోని కారమెల్ బేకరీలో క్రిస్మస్ సంబరాల సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన వివిధ రకాల, విభిన్న రుచుల నాణ్యమైన కేక్‌లు అందుబాటులో ఉంటాయని వనస్థలిపురం పరిసర ప్రాంత వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.



ముషీరాబాద్‌లో మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు.ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్‌ను గెలిపించాలని మంత్రి కేటీఆర్ ప్రజలను కోరారు. రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని అన్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్ చేసిన అభివృద్ధినిచూసి ప్రజలు ఓటువేయాలని మంత్రి కేటీఆర్‌కోరారు.ముఠాగోపాల్ గెలుపు ఖాయమన్నారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్



భోలక్‌పూర్‌లో ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పాదయాత్ర చేసారు. అంజన్‌కు అడుగడుగున ప్రజలు మద్దతు పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్నర్ మీటింగ్‌లో పలువురు నేతలు అంజన్‌కు మద్దతు పలికారు. –ముషీరాబాద్,మేజర్ న్యూస్

## కలలను సాకారం చేసుకునే ప్రయత్నంలో సవాళ్లను ఎదుర్కోవడానికి

# విద్యార్థులు ఎల్లప్పుడు సంసిద్ధంగా ఉండాలి

### కేవలం నిరంతర అభ్యాసం-స్వీయ ఆవిష్కరణతోనే అది సాధ్యం

### అవినాష్ విద్యాసంస్థల స్నాతకోత్సవం లో తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ సురెపల్లి నంద



మాదాపూర్,మేజర్ న్యూస్ : అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ తెలంగాణా రాష్ట్రంలో కామర్స్ మరియు మేనేజ్మెంట్ శిక్షణలో పేర్గాంచిన విద్యా సంస్థ. స్నాతకోత్సవ్ పేరుతో ఏటా నిర్వహించే అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యాసంస్థల స్నాతకోత్సవ వేడుకలు నేడు శిల్ప కళావేదిక లో ఘనంగా జరిగాయి. 2013 లో ప్రారంభించబడిన అవినాష కాలేజ్ ఆఫ్ కామర్స్ నేడు 12 బ్రాంచ్ లతో 20 వేల మంది విద్యార్థులను కలిగి కామర్స్ మరియు మేనేజ్మెంట్ కు చెందిన ఇంటర్ మరియు గ్రాడ్యుయేట్ కోర్సులతో పాటూ ప్రొఫెషనల్ కోర్సులైన సి ఎ, సి యం ఎ లకు శిక్షణ ఇస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్. సురెపల్లి నంద హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌరవనీయులైన న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశలో అలవరచుకున్న క్రమశిక్షణ ద్వార ఎన్ని సవాళ్లనైన ఎదుర్కొని విజయం సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. అదే విధంగా అవినాష్ విద్యా సంస్థలు దశాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా, కళాశాల వ్యవస్థాపకులు డా.అవినాష్ బ్రహ్మదేవర గారికి , అధ్యాపక బృఎందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాలుపంచుకొన్న ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రో .లక్మీనారాయణ గారు విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేయడం లో అధ్యాపకుల పాత్ర గొప్పదని కొనియాడారు. అంతకు ముందు కామర్స్ గురు, అవినాష్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డా.అవినాష్ బ్రహ్మదేవర గారు విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ క్రమశిక్షణ,పట్టుదలతో పనిచేస్తే జీవితంలో విజయం సాధించడం సులభమని అన్నారు. సాంప్రదాయ కోర్సులైన ,,. .. తో పాటు ,,,, లాంటి వృఎత్తి విద్యా కోర్సులను అంతర్జాతీయ ప్రమాణాలతో అందించే ఉద్ధేశ్యంతో, అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యాసంస్థలని 2013 లో స్థాపించడం జరిగిందని, ఒక్క బ్రాంచ్ తో మొదలై, ఈ రోజుకి 12 బ్రాంచ్ లు, 20000 మంది కి పైగా విద్యార్థులు, 750 మంది కి పైగా అధ్యాపకులు మరియు సిబ్బంది తో విజయవంతంగా, ఉత్తమమైన విద్యా ప్రమాణాలతో, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వివిధ బ్రాంచ్ ల లో ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులని బంగారు పతకాలు మరియు ప్రశంసా పత్రాలతో సత్కరించారు. గ్రూప్ టాపర్ కొండూరు హారికకు గోల్డ్ మెడల్ ఇవ్వగా, ఆర్ వర్ష అగర్వాల్ ఏ సాయి శ్రీయంక్ లు బ్రాంచ్ టాపర్ లుగా గోల్డ్ మెడల్స్ సాధించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్. సురెపల్లి నంద - ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రో .లక్మీనారాయణ - కామర్స్ గురు, అవినాష్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డా.అవినాష్ బ్రహ్మదేవర లతో పాటూ పలు అవినాష్ విద్యా సంస్థలకు చెందిన ప్రిన్సిపల్స్, అధ్యాపకులు 1000 కి పైగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఢిల్లీ పార్టీలకు ఓటమి తప్పదు

- ఇంటిపార్టీదే విజయం - లాస్యనందిత
- ఢిల్లీ పార్టీలకు ఓటమి తప్పదు - లాస్యనందిత
- ప్రజలందరి పార్టీ బీఆర్ఎస్సే - లాస్యనందిత



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఢిల్లీ పార్టీలకు ఓటమి తప్పదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత స్పష్టం చేశారు. ప్రజలందరి ఇంటి పార్టీ అయిన బీఆర్ఎస్సే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించే సత్తా ఒక్క కేసీఆర్ కే ఉందన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చే ఢిల్లీపార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. తెలంగాణను, కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్న బీఆర్ఎస్ నే మరోసారి గెలిపించుకోవాలన్నారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆరోవార్డులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత పర్యటించారు. మాజీ వార్డు సభ్యులు పాండు యాదవ్ తో కలిసి కాంటాబస్తీలో ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా లాస్యనందితకు జనం నీరాజనాలు పలికారు. ఘనస్వాగతం పలికి, మనసారా ఆశీర్వదించారు. తండ్రిలేని ఆడబిడ్డకు అండగా మేమున్నానంటూ భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ.. ఇతర పార్టీల నేతలు రెండురోజులు హడావుడి చేసి, ఎవరి ఇంటికి వారు వెళ్లిపోతారని... నిరంతరం ప్రజల మధ్యలో ఉండేది బీఆర్ఎస్సేనని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ మాత్రం ఇక్కడే ఉంటారని, ప్రజల కోసమే పనిచేస్తారని వెల్లడించారు. కంటోన్మెంట్ లో అందరి ఇంటిపార్టీ బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రచారంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, సీనియర్ నాయకులు దీనానాథ్ యాదవ్ తో పాటు పలువురు పార్టీ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపూర్ డివిజన్‌లో అభివృద్ధి ఎక్కడ?

### కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి పది సంవత్సరాలు కావస్తుందని ఇక్కడి ఎమ్మెల్యే అల్లాపూర్ డివిజన్‌లో ఎటువంటి అభివృద్ధి చేయలేదని కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. మోతీనరగ్ నుంచి హైటెక్ సిటీకి వెళ్లే రహదారి వెడల్పు చేయడానికి మార్కింగ్ చేసి 9 సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడ పనులు అక్కడే ఉన్న చందంగా మారిందిని అన్నారు. డివిజన్‌లో లక్ష జనభా ఉన్న ప్రాంతం అయినా ప్రజా రవాణా కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. నామ మాత్రంగా పూటకో ఆర్టీసీ బస్సు నడుస్తుందని, పాలకులు పట్టించుకోవడం లేదని అన్నారు. చెరువులు కబ్జాలకు గురవుతున్నా అరి కట్టడంలో ప్రభుత్వం ఉదాసీనత ప్రదర్శించా యని, దాని ఫలితంగా మైసమ్మ చెరువు, సున్నం చెరువు సగానికి పైగా అక్రమణలకు గురైందని అన్నారు. అలాగే డివిజన్‌లో సరైన పార్కులు లేవని తెలిపారు. వర్షాకాలంలో రాజీవ్‌గాంధీ నగర్, సఫ్దార్‌నగర్ వంటి ప్రాంతాలు వర్షాకాలం బిక్కుబిక్కుమంటూ జీవించాల్సిన దుస్తితి నెలకొందని, వరద ముంపు సమస్య స్థానికులకు తీవ్రంగా వేధిస్తోందని అన్నారు. ఈ సమస్యలనుంచి విముక్తి పొందాలంటే తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కావున తప్పకుండా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్తకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



### చార్మినార్ నియోజకవర్గంలో బైక్ ర్యాలీని నిర్వహించిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేఘరాణి అగర్వాల్..



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చార్మినార్ నియోజకవర్గం బి.జె.పి. ఆధ్వర్యంలో ఆదివారం చార్మినార్ బి.జె.పి. ఏమ్మెల్యే అభ్యర్థి మేఘరాణి అగర్వాల్ తరపున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మేఘరాణి అగర్వాల్‌కు మద్ధతుగా ఏన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ చార్‌కమాన్,మహవీర్ దళంనుంచి ప్రారంభమై చార్‌కమాన్, రికాబ్‌గంజ్,హైకోర్టు ప్రాంతాలకు వెళ్ళి అక్కడినుంచి చార్మినార్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ భాగ్యలక్ష్మి దేవాలయంవద్ద ముగిసింది. ఈ బైక్ ర్యాలీలో బి.జె.పి. నేతలు మహేష్ అగర్వాల్, ఉమేష్ సింఘానియా,రిథేష్ జాగిర్దార్,పవన్ మిశ్రాతోపాటు పలువురు పార్టీ నేతలు,కార్యక ర్తలు,మహిళలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బట్టల వ్యాపారులు ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మేఘరాణి అగర్వాల్ పాల్గొని ప్రసంగిస్తూ తనను చార్మినార్ ఏమ్మెల్యేగా ఏన్నికల్లో గెలిపిస్తే తప్పకుండా చార్మినార్‌లో బట్టల వ్యాపారులు ఏదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాను పూర్తిగా కృషి చేస్తానని ఆమె చెప్పారు.

# వెన్నెల గద్దర్‌కు మద్దతుగా ప్రజా సంఘాల ఇంటింటి ప్రచారం

సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నెల గద్దర్ కు మద్దత్తగా వార్డ్ 2 6 పరిధిలో వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నెల గద్దర్ కంటోన్మెంట్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతు నవంబర్ 30 న జరిగే ఎన్నికలకు ఇంకా రెండు రోజులే సమయం ఉందని... ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మీ ఒక్క ఓటు మీ పిల్లల భవిష్యత్తు ను నిర్ణయిస్తుందని.. నోటుకు ఓటు అమ్ముకోవద్దని ప్రజాస్వామ్యయుతంగా జరిగే ఎన్నికల్లో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మీ విలువైన ఓటు తనకు వేయాలని విజ్ఞప్తి చేశారు. తనకు అవకాశం ఇస్తే రాబోయే ఐదు సంవత్సరాల్లో నియోజకవర్గ సమస్యల్ని పరిష్కరించడానికి కృాఎషి చేస్తానని అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. వార్డ్ రెండు ,ఆరు వార్డులలో విశేష ప్రజాదరణ చూసి ఉద్వేగంతో మాట్లాడారు. జాతీయ బి.సి. ప్రజా చైతన్య వేదిక సంస్థ సభ్యులు, టీచర్స్ కాలనీ కో – ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులు ఇంటింటి ప్రచార కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా సంఘాల సభ్యులంతా మాట్లాడుతూ కంటోన్మెంట్ లో వెన్నెల గద్దర్ గెలువు ఖాయమని... ప్రజలంతా ఓటు వేసి వెన్నెల గద్దర్ ను అసెంబ్లీకి పంపించాలానే దృాఎఢ సంకల్పం తో ఉన్నారని...వెన్నెల గద్దర్ ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే అన్ని వర్గాల సమస్యలు పరిష్కరిస్తానని కంటోన్మెంట్ ను అభివృాఎద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అన్ని వర్గాల వారికి అనుకూలంగా ఉన్నాయని ప్రజలంతా ఆరు పథకాలకు ఆకర్షితులయ్యారని చెప్పుకొ చ్చారు. వెన్నెల గద్దర్ గెలిచిన వెంటనే



పథకాల్ని వందకి వంద శాతం అమలు చేస్తుందని చెప్పారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో జాతీయ బి.సి ప్రజా చైతన్య వేదిక చైర్మన్ ప్రకాష్ యాదవ్, అధ్యక్షులు శ్రీనివాసరావు, మహిళ అధ్యక్షులు కవిత సుజాత, సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు పురుషోత్తం, టి.ఎస్ జన సమితి మహిళ ప్రెసిడెంట్ లక్ష్మి, మల్లాది సత్యనారాయణ, శ్రీనివాసరావు, టీచర్స్ కో – ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యులు, అధ్యక్షులు బిక్షపతి రెడ్డి, డైరెక్టర్ మంజు భార్గవి, అమర్, శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్‌లో సమస్యలు పరిష్కరించాలంటే బి.జె.పి. పార్టీకే ఓటువేసి గెలిపించాలి-టి. అమర్‌సింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ నియోజకవర్గంలో నెలకున్న పెండింగ్ సమస్యలు పరిష్కరించాలంటే కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్వాన్ బి.జె.పి.ఏమ్మెల్యే అభ్యర్థి టి.అమర్‌సింగ్ అన్నారు. బి.జె.పి. పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని,మజ్లీస్ హాయంలో కార్వాన్‌లో ఇంకా పెండింగ్ సమస్యలు ఉన్నాయని,మెజార్టీ బస్తీల్లో ఇంకా సమస్యలు తాండవిస్తున్నాయని ఆయన చెప్పారు.



ఉప్పల్ నియోజకవర్గం డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ గుజరాతీ భవన్ లో బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, మార్వాడి సంఘం అధ్యక్షులు కైలాష్ శర్మ గార్లతో కలిసి శ్రీ కుట్చ్ కద్వ పటిదార్ సమాజ్ కాప్రా గుజరాతీలతో సమావేశమైన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి... ప్రతి సంవత్సరం గుజరాతీలతో కలిసి దాండియా, గర్బా కార్యక్రమాలకు హాజరు అవుతుంటానని, సుమారుగా గుజరాతీల అందరికీ నేను పరిచయం అవసరం లేని వ్యక్తినని, అందరు నాకు సుపరిచితులే అని అన్నారు. మాతా అమ్మవారి ఆశీస్సులు, మీరంతా నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికలలో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్ లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. పిలువు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని, గుజరాతీలకు ఏ అవసరం వచ్చినా ముందుంటానని, నియోజకవర్గ అభివృాఎద్ధికి కృాఎషి చేస్తూ ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు. అనంతరం గుజరాతీలు లక్ష్మారెడ్డి గారికి సన్మానం చేశారు. ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారికి గుజరాతీల సంపూర్ణ మద్దతు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుజరాతి సంఘ అధ్యక్షుడు భవేష్ పటేల్, సెక్రటరీ ముకేశ్ పటేల్, జయంతి భాయ్ పటేల్, చందులాల్ పటేల్, దేవ్ జీ పటేల్, తులసి భాయ్ భగత్, కమలేష్ భాయ్ భగత్, మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత భాగ్య సమృద్ధి మహాయజ్ఞం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలోని సీతారాంబాగ్ దేవాలయ ప్రాంగణంలో భారత భాగ్య సమృద్ధి యజ్ఞం ముగింపు కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యజ్ఞం నిర్వాహకురాలు లతమా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మాధవి లత కొంపెల్ల యజ్ఞశాలకు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌ను ప్రత్యేకంగా సాదారంగా ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ముందుగా యజ్ఞశాలకు చేరుకుని యాగ స్థలికి ప్రదక్షిణలుచేసి,భగవంతునికి నమస్కారాలు చేశారు. అనంతరం యజ్ఞికులద్వారా వేదాశిస్సులు అందుకున్నారు. వేద పండితులు నాలుగు వేదముల ఆధారంగా అందించిన భగవంతుని ఆశీర్వచనాన్ని అందించిన భగవంతున్ని ఆశీర్వచనాన్ని రాష్ట్ర గవర్నర్ అందుకున్నారు. ఈ సందర్భంగా యజ్ఞ నిర్వాహకురాలు మాధవి లత కొంపెల్ల ప్రత్యేకంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించి,తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా యజ్ఞ పూర్ణహుతి కార్యక్రమం వేదమత్రాలమధ్య సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ మాట్లాడుతూ 45 రోజులపాటు నిర్వహించిన ఈ మహత్తర యజ్ఞంను నిర్వహించడంవల్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు ఆనందంగా ఉండాలని,శివుడిని ప్రార్థిస్తున్నట్లు ఆమె చెప్పారు. అధ్యాత్మిక భావాలతో కూడిన యజ్ఞం నిర్వాహకురాలు మాధ వి లత దేశ అభ్యున్నతికోసం యజ్ఞం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఒక వైద్యురాలిగా,అధ్యాత్మిక నడవడికద్వారా శరీర ఆరోగ్యమే కాకుండా మెదడుకు ఆరోగ్యంకుడా మెరుగుపడుతుందన్న విశ్వాసం తనలో ఉందన్నారు. సనాతన ధర్మం కేవలం అధ్యాత్మికతకు సంబంధించిన అంశమేకాదని, అది శాస్త్రీయంగా మానవాళికి మేలు కలిగించే జీవన విధానమని,శాస్త్రీయంగా రుజువు చేయబడిందన్నారు. విదేశాల్లో దీనిపై ఎన్నో శాస్త్రీయ ప్రయోగాలు జరిగాయని,ఓంకారం పలుకడంపై ఎందరో శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేశారంటూ ఓంకారం నిరంతరం పలుకడంద్వారా మానవ శరీరానికి శారీరకంగా,మానసికంగా ఎంతో మేలు కలుగుతుందని నిరూపణ అయినట్లు ఆమె వివరించారు. మానవ నాడి వ్యవస్థపై ఓం కారం ఎంతో ప్రభావం చూపుతుందని, ఇలాంటి యజ్ఞాలు సమాజంలో చెడు ప్రభావాన్ని తగ్గించి మంచిని పెంచుతుందన్నారు. ఈ సందర్భంగా యజ్ఞ నిర్వాహకురాలు మాధవి లత మాట్లాడుతూ 45 రోజులపాటు యజ్ఞ నిర్వాహణకు సహకరించిన వారందరికి పేరు,పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో యజ్ఞ నిర్వాహకురాలు మాధవి లత కొంపెల్ల,నిర్వాహక మండలి సభ్యులు టి. యమన్‌సింగ్,ప్రమోద్‌కుమార్,ఆర్.ఎల్.ఎన్.రావుతోపాటు పలువురు కార్యకర్తలు,ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## చార్మినార్ బి.జె.పి. అభ్యర్థి మేఘారాణి-అంబర్‌పేట్ అభ్యర్థి కృష్ణయాదవ్‌లను సత్కరించిన రిధేష్ జాగిర్దార్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.జె.పి. చార్మినార్ ఏమ్మెల్యే అభ్యర్థి మేఘరాణి,అంబర్‌పేట్ ఏమ్మెల్యే అభ్యర్థి సి.కృష్ణాయాదవ్‌లను సంఘ సేవకుడు రిధేష్ జాగిర్దార్,నరేంద్ర బ్రిగేడ్,మహేష్ అగర్వాల్,జైపాల్ సింగ్ నావల్,ఆచార్య ప్రమోద్ కృష్ణ శాస్త్రి,నరేష్ పరేఖ్,సంజయ్ అగర్వాల్,పంకజ్‌లు ప్రత్యేకంగా వారినికల్సి అభినందనలు తెలియజేశారు. త్వరలో జరిగే ఏన్నికల్లో ఈ రెండు నియోజకవర్గాల్లో విజయం తథ్యమని వారు జోస్యం పలికారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును మెజారిటీతో గెలిపించాలి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును అఖండ మెజారిటీతో గెలిపించాలని స్థానిక కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ ఇంటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్, సఫ్దార్ నగర్, యూసుఫ్‌నగర్‌లలో ప్రచారం నిర్వహించారు. అనంతరం మైనారిటీ సమావేశంలో మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ పాల్గొ బీఆర్ఎస్ పార్టీ

**అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్**



అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కారు గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఏఐ అప్లికేషన్ యాప్ 'సబ్‌కా వికాస్' ద్వారా 9 భారతీయ భాషల్లో కేంద్ర, రాష్ట్ర-స్థాయి పథకాలకు సంబంధించిన సమాచారాన్ని అక్షరాస్య, నిరక్ష్యరాస్య ప్రజలకు తెలియజేసే విధంగా రూపొందించిన నగర విద్యార్థి

**ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి లో పర్యటనకు విచ్చేసిన భారత నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత రాష్ట్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌కి ప్రదర్శించి, అబ్బురపరిచిన చిన్నారి. తర్వాత ఆ బాలుని కలయిక ఫోటోను ట్వీట్ చేసిన మంత్రి**

**హైదరాబాద్‌కు చెందిన ఒక యువ ఇన్నోవేటర్, 12వ తరగతి చదువుతున్న రిషబ్, 9 భారతీయ భాషల్లో అప్లికేషన్లను అభివృద్ధి చేశాడు**



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆవిష్కరణ, సామాజిక నిబద్ధత యొక్క అద్భుతమైన ప్రదర్శనలో, హైదరాబాద్‌లోని రాక్వెల్ ఇంటర్నేషనల్ స్కూల్లో 12వ తరగతి చదువుతున్న రిషబ్ 'సబ్ కా వికాస్' అనే ఏఐ అప్లికేషన్‌ను అభివృద్ధి చేశాడు. తెలుగు, తమిళం, మలయాళంతో సహా తొమ్మిది స్థానిక భాషలలో 1200 పైగా ప్రభుత్వ పథకాల సమాచారాన్ని అందించడం ఈ అప్లికేషన్ లక్ష్యం. ఆదివారం శేర్లింగంపల్లి నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా భారత నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌కి బాలుడు ఇదే డెమోను చూపించాడు . అనంతరం మంత్రి ఫొటోను ట్వీట్ చేస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పర్యటన గురించి, అక్కడి ప్రజలతో మమేకమయ్యామని ఆ ట్వీట్‌లో తెలిపారు. 'సబ్‌కా వికాస్' యాప్ వినియోగదారులను, ముఖ్యంగా మహిళలు, వారి మాతృభాషలో కమ్యూనికేట్ చేయడానికి అనుమతిస్తుంది, కేంద్ర, రాష్ట్ర-స్థాయి పథకాలకు సంబంధించిన సమాచారాన్ని మరింత అందుబాటులో ఉంచుతుంది. వినియోగదారులు మహిళలు, పిల్లలు లేదా ప్రత్యేక సామర్థ్యం గల వారి వంటి వారి జనాభా వివరాలను పేర్కొనవచ్చు, వారి పరిస్థితిని వివరించవచ్చు. ఏఐ అప్లికేషన్ వారి అవసరాలకు వర్తించే సంబంధిత ప్రభుత్వ పథకాలను కనుగొని ప్రదర్శించడానికి ఈ సమాచారాన్ని ఉపయోగిస్తుంది. ముఖ్యంగా, యాప్ వాయిస్ టెక్నాలజీ ద్వారా యూజర్ యొక్క స్థానిక భాషలో ప్రతిస్పందిస్తుంది, అడ్డంకులను మరింతగా ఛేదిస్తుంది. గౌరవప్రదమైన మంత్రి రిషబ్ ఒక యువ దార్శనికుడని ప్రశంసించారు, అతను సాంకేతికతను, ఉపయోగించుకొని వెనుకబడిన వర్గాలకు సహాయం చేయసంకల్పించాడు అన్నారు . మంత్రి చంద్రశేఖర్ 'న్యూ ఇండియా'స్ టేకేడ్' అనే ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా, పెద్ద ఎత్తున విస్తరణ కోసంప్రయత్నించాలని, మెరుగుపరిచే సామర్థ్యాన్ని ఎలా ప్రదర్శించాలో చర్చిస్తూ ఆ యువకుడితో కొంత సమయాన్ని గడిపారు .1.3 బిలియన్ల భారతీయులకు ప్రభుత్వ పథకాలను యాక్సెస్ చేయడానికి ఎలాంటి అడ్డంకులు లేని ఇంటర్ఫేస్ను రూపొందించడంలో , ముఖ్యంగా జనరేటివ్ యొక్క కీలక పాత్రను మంత్రి నొక్కిచె ప్పారు. దేశం యొక్క డిజిటల్ పరివర్తనలో (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) విజయానికి సమాంతరంగా, విస్తృతమైన ప్రాప్యతను నిర్ధారించడానికి వివిధ భారతీయ భాషలలో అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. మంత్రి చంద్రశేఖర్ దూరదృష్టితో కూడిన ప్రకటనలో, స్థానిక భాషలు, డేటాను ఉపయోగించి భారతదేశం కోసం ని అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. భారతదేశ ప్రత్యేక సవాళ్లకు పరిష్కారాలను దేశంలోనే యువ ఆవిష్కర్తలు రూపొందించాలని ఆయన నొక్కి చెప్పారు. అతని ప్రకారం, భారతదేశం యొక్క టెకాడేలో చురుకుగా పాల్గొనడానికి యంగ్ ఇండియాకు ఇది కీలకమైన క్షణం. ముందుచూపుతో, యొక్క గ్లోబల్ విజయం మాదిరిగానే, వినూత్నమైన, ప్రపంచవ్యాప్తంగా వర్తించే పరిష్కారాల అభివృద్ధి కోసం ప్రపంచం భారతదేశం వైపు మొగ్గు చూపుతుందని ఆయన అంచనా వేశారు. రిషబ్ వంటి యువ ఆవిష్కర్తలు హైస్కూల్లో ఉండగానే సాంకేతికతను అందిపుచ్చుకోవడమే కాకుండా భారతదేశ అవసరాలకు ప్రత్యేకంగా పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నందుకు మంత్రి సంతృప్తిని వ్యక్తం చేశారు. 'సబ్‌కా వికాస్' అప్లికేషన్ రిషబ్ వంటి యువ ఆవిష్కర్తలు సామాజిక సంక్షేమం కోసం సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా సమాజంపై చూపగల సానుకూల ప్రభావానికి నిదర్శనంగా నిలుస్తుంది. అప్లికేషన్ అభివృద్ధి చెందుతూనే ఉన్నందున, నిరుపేద వ్యక్తులను ఉద్ధరించడానికి, మద్దతు ఇవ్వడానికి రూపొందించిన ప్రభుత్వ పథకాలతో వారిని కనెక్ట్ చేయడంలో ఇది కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.

# బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

**-కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కష్టాలు తప్పవు -మతతత్వ బీజేపీని ఆధరిస్తే ఆగం అవుతాం -బంగారు తెలంగాణ కావాలంటే కేసీఆర్‌కే పట్టం కట్టాలి -అనాజ్‌పూర్, పెద్దఅంబర్‌పేట, కోహెడ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**







యాచారం, మేజర్ న్యూస్ ( నవంబర్ 26) : బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యం అవుతుందని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కష్టాలు తప్పవని, బీజేపీని ఆధరిస్తే ఆగం అవుతామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని అనాజ్‌పూర్, ఉమర్‌ఖాన్‌గూడ, కొహెడ, పెద్దఅంబర్‌పేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచార రథానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగన మహిళలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో 55 ఏండ్లలో జరగని అభివృద్ధి సీఎం కేసీఆర్ పాలనలో జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ అమలు కాని ప్రజా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయాన్నరు. రైతులకు రైతుబంధు, రైతుభీమా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. గ్యాస్ ధరలతో సతమతం అవుతున్న మహిళలకు రూ.400 సీఎం కేసీఆర్ ఇవ్వనున్నారన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి కుంటుంబానికి సన్నబియ్యం, అలాగే గృహాలక్ష్మీ పథకం కింద రూ.2500, పెంచన్లు దఫదపాలుగా రూ.5 వేలు పెంచుతామని సీఎం తెలిపారన్నారు. తెల్లరేషన్‌కార్డుదారులకు రూ.5 లక్షల ఆరోగ్యభీమా అందిస్తామన్నారు. సీలింగ్‌దారులకు తమ భూముల పై సర్వ హక్కులు కల్పించనున్నారన్నారు. అన్ని సామాజికవర్గాల వారిగా నియోజకవర్గంలో అభివృద్ధి చేశానన్నారు. పార్టీలకు అతీతంగా మండలాలు, మున్సిపాలిటీలను అభివృద్ధి చేశామన్నారు. మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అంచలంచెలుగా అభివృద్ధి పరిచామన్నారు. ఖానాపూర్‌లో ఫ్యాక్స్‌ఖాన్ కంపెనీతో నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే ఇబ్రహీంపట్నాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దండెం రాంరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త కిషన్ గౌడ్, మాజీ అధ్యక్షుడు పూజారి చక్రవర్తి గౌడ్, అనాజ్‌పూర్ సర్పంచ్ కావలి రంగయ్య, ఎంపీటీసీ రాచపాక లావణ్యయాదగిరి, ఉప సర్పంచ్ ఏళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కందాడి ముత్యంరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు సిద్దాళ్ల జ్యోతి, కంచర్ల సత్యనారాయణ రెడ్డి తదితరులు సానెం కృష్ణా గౌడ్, నాగిరెడ్డి, బుడ్డ విజయ్‌బాబు, బ్రహ్మాచారి, సమర, కందాళ బిందు రంగారెడ్డి, బలదేవ రెడ్డి, శీలం నర్సింహా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షో కోసం బౌద్ధ నగర్ నుంచి ఆర్టీసీ ఎక్స్ రోడ్ల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

## రంగన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**టిపిసిసి సభ్యులుకాకుమాన్ సునీల్**

తుర్కయంజల్, మేజర్ న్యూస్(నవంబర్ 26):ఇబ్రహింపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాన్ సునీల్ పేర్కొన్నారు. అదివారం సునీల్ మాట్లాడుతూ రంగన్న రాకతో గ్రామాలలోని ప్రజలు మంగళహారతు లతో నీరజనాలు పడుతున్నారన్నారు, నియోజకవర్గంలోని ప్రజలందరూ కాంగ్రెస్ ను గుండెకు అత్తుకుంటున్నారని, ప్రచారంలో మహోన్నతమైన ప్రజా ధారణ లభించిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యా రెంటీలను ప్రజల్లోకి సవివరంగా తెలియజేస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతిని ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలోని కమ్మగూడలో బీఅర్ఎస్ కు డిపాజిట్ రాదని అయాన తెలిపారు. ఈ నెల 30వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి రంగనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బీఆర్ఎస్‌పార్టీ గెలుపుకు కృషి చేయాలి

**కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**

గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 26) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు.